



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 164 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 07 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


## అభివృద్ధికి అవరోధంగా ఉన్న

# చట్టాలు రద్దు



- 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ పై త్వరలో నిర్ణయం
- ఫ్యాక్షనిజం, నక్సలిజం పోయి..రప్పా రప్పా రాజకీయం వచ్చింది
- ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రవర్తనతో ప్రభుత్వానికి ఇబ్బందులు తేవొద్దు
- ద్రవ్య వినిమయ బిల్లు సహా వివిధ అంశాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం
- ఆత్మనిర్భర్- వికసిత్ భారత్ సంకల్పంపై చేసిన తీర్మానానికి శాసనసభ ఆమోదం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల కారణంగా 13 ఏళ్ల లోపు పిల్లలు నష్టపోకుండా నిషేధించే అంశాన్ని పరిశీలిస్తున్నామని త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 90 రోజుల్లో విధి విధానాలు ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చల విడితనంపై మంత్రి నారా లోకేష్ లోకేశ్ అధ్యయనం చేసి కొన్ని సిఫార్సులు చేశారని సీఎం అన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. గత పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని ఆయన అన్నారు. వివిధ అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'గత పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. గడచిన 20 నెలల్లో కష్టాలు, సమస్యల్ని అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సంక్షేమం వైపుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 15 రోజుల పాటు జరిగిన శాసనసభలో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు గురించి చర్చలు జరిగాయి. భావితరాల భవిష్యత్ నిర్ణయించేలా ఈ సమావేశాల్లో చర్చలు, నిర్ణయాలు జరిగాయి. విభజన వల్ల, గత పాలకుల విధ్వంసం వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నాం. గత ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థుల్లో 94 శాతం మంది గెలవటం మా అందరిపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఎన్డీఏ పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రజలు ఓటేస్తేనే అధికారం..ప్రతిపక్షం**

'తీవ్ర అగమ్య గోచరంగా మారిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి నిర్మించేలా, గట్టెక్కించే బాధ్యత తీసుకున్నాం. రూ.3.32 లక్షల కోట్లతో మిగతా .. 2లో..

'తిరువూరు' వివాదాలు

## ముగిసిపోయినట్లే..

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 'తిరువూరు' వివాదాలు ముగిసిపోయినట్లేనని, గతం గత అని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు అన్నారు. అసెంబ్లీ లాబీలో ఏపీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆయన కలిశారు. నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు, ఎంపీ కేశినేని చిన్నితో వివాదంపై చర్చించారు. కొలికపూడికి తాను చెప్పాల్సింది చెప్పానని పల్లా తెలిపారు. తన నియోజకవర్గంలో మిగతా .. 2లో..

జగన్ పాలనతో

## రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

బడ్జెట్‌పై అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగం
గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన బడ్జెట్ అని ప్రశంస



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన సభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత వైసీపీ ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్రం దాదాపు 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని కొనియాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సామాజిక భద్రతా పెన్షన్ల కోసం రూ.33 వేల కోట్లు కేటాయించడం ముఖ్య మంత్రి చంద్రబాబు తీసుకున్న సాహసోపేత నిర్ణయమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్ రూపొందించారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా .. 2లో..

ఏపీ మద్యం కుంభకోణం..

## రూ.441 కోట్ల ఆస్తుల అటాచ్




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ మద్యం కుంభ కోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు కనబరుస్తోంది. ఈ కేసులో కీలక నిందితులు కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బూనేటి చాణక్య, దొంతురెడ్డి వాసుదేవరెడ్డికి చెందిన రూ.441 కోట్ల విలువైన ఆస్తులన్ని తాజాగా అటాచ్ చేసింది. మద్యం కుంభకోణం ద్వారా ప్రభుత్వానికి రూ.4 వేల కోట్ల మేర నష్టం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2019 తర్వాత లిక్కర్ పాలసీలో మార్పులు చేసినట్లు ఈడీ గుర్తించింది. పాత మద్యం బ్రాండ్లను మార్కెట్ నుంచి మిగతా .. 2లో..

ఏపీలో అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కుల ఏర్పాటుకు

## కూటమి ప్రభుత్వం సిద్ధం

- ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఏపీ పర్యాటక విధానం 2024-29' ద్వారా భారీ రాయితీలు కల్పిస్తున్నాం
- శాసనసభలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద సౌకర్యాలు,థీమ్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శాసనసభలో స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం కర్నూతల గ్రామంలోని 171.14 ఎకరాల విస్తీర్ణంలో డిస్నీ వరల్డ్ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే ప్రతిపాదనపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ డిస్నీ వరల్డ్ లేదా యూనివర్సల్ మిగతా .. 2లో..

నెయ్యి కల్తీతో..

## మహాపాపం చేశారు


మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై మంత్రి ఆనం శాసనమండలిలో ప్రకటన చేశారు. లడ్డూ కల్తీకి కారణాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. వైకాపా హయాంలో లడ్డూ కల్తీ చేసి కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బ తీశారని మండిపడ్డారు. "2020లో నెయ్యి సేకరణకు పాటించే మిగతా .. 2లో..

## మెస్ ఛార్జీలు పెంచుతున్నాం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** బీసీ హాస్టళ్లలో మెస్ ఛార్జీలు పెంచే ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో విద్యనభ్యసించే బీసీ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందిస్తూ, బీసీ హాస్టళ్లలో చదవే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. 2014-19లో మిగతా .. 2లో..

భారత్ తీర సమీపంలో..


## 1.5 కోట్ల బ్యారెళ్ల రష్యా చమురు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్‌తో ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం నేపథ్యంలో.. చమురు రవాణాపై తీవ్ర ప్రభావం పడిన సంగతి తెలిసిందే. ఈ సంక్షోభం వేళ భారత్‌కు ఊరట లభించింది. యుద్ధం వేళ రష్యా చమురును దిగుమతి చేసుకునేందుకు భారత్‌కు అమెరికా మినహాయింపు ఇవ్వడంతో.. రష్యా నుంచి 1.5 కోట్ల మిగతా .. 2లో..

## ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం

మంత్రి నారా లోకేష్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల వివరాలు, ఈఎంసీలో పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూ విస్తీర్ణం, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మిగతా .. 2లో..

## అలరించిన శాసనసభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా విజయవాడలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నేతలంతా తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. నేతల కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మిగతా .. 2లో..

తిరుమల శేషాచల అడవుల్లో

## అగ్నిప్రమాదం



**విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల శేషాచల అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. కాకులమాను వద్ద విండ్‌మిల్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్‌సర్క్యూట్ అయింది. దీంతో మంటలు చెలరేగాయి. అటవీ ప్రాంతం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఘటనాస్థలికి చేరుకున్న అటవీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం కారణంగా పలు చెట్లు కాలిపోయాయి.

విద్య కోసం ప్రత్యేక

## ప్రణాళికలు రచిస్తున్నాం


తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. " మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి దిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి మిగతా .. 2లో..

## ఇరాన్ బేషరతుగా లొంగిపోవాల్సిందే

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం ఉండదని, బేషరతుగా లొంగిపోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ తర్వాత ఇరాన్‌కు ఆమోదయోగ్యమైన నాయకుడి ఎన్నిక ఉంటుందన్నారు. వివిధ భాగస్వామ్య పక్షాలతో కలిసి ఇరాన్‌ను సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు తాము కృషి చేస్తామన్నారు. గతంలో లేని విధంగా ఇరాన్‌ను ఆర్థికంగా మెరుగైన, బలమైన స్థితికి తీసుకువస్తామన్నారు. ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పోస్టు చేశారు.

**మధ్యవర్తిత్వ ప్రయత్నాలు..!**

మరోవైపు పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంపై కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తున్నాయని ఇరాన్ మిగతా .. 2లో..

## సుఖోయ్ క్రాష్..

మృతుల్లో ఆపరేషన్ సిందూర్ పైలట్



**విశ్వం వాయిస్ న్యూస్ :** వాయుసేనకు చెందిన సుఖోయ్ యుద్ధ విమానం కూలిపోవడంతో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అస్సాంలోని కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆ పైలట్లలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేశ్ దురాగ్‌కర్ (28).. గతేడాది పాక్‌పై భారత బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నారు. పది రోజుల క్రితమే తన కుటుంబంతో సంతోషంగా గడిపి, విధుల్లో చేరారు. పూర్వేశ్ తండ్రి రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ "గతేడాది భారత బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో మా కుమారుడు కూడా మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### జగన్ పాలనతో

## రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల కారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.12,250 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన విమర్శించారు. విద్యుత్ సంస్థలు మొత్తం రూ.1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూడౌన్ పేరుతో విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించామని చెప్పారు. గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల అప్పులతో పాటు రూ.35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని, అందులో ఇప్పటికే రూ.25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. అదేవిధంగా గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడంతో రూ.8,700 కోట్ల కేంద్ర నిధులు వినియోగం కాలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని తెలిపారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు, భావితరాల కోసం" అనే రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, భావితరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు.

## 'తిరువూరు' వివాదాలు ముగిసిపోయినట్లే..

ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తానని, ఆయన నుంచి కూడా అదే ఆశిస్తానని కొలికపూడి అన్నారు. తన చర్యలు పార్టీకి ఇబ్బంది కలిగించినందుకు చింతిస్తున్నానని, ఇకపై పునరావృతం కాకుండా జాగ్రత్తపడతానని తెలిపారు. ఇకపై ఏ సమస్య ఉన్నా జోనల్ కో ఆర్డినేటర్, జిల్లా పార్టీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాజకీయాల కోసం కులం కార్డు తీయడం తన అభిమతం కాదని స్పష్టం చేశారు. ఈ విధానానికి తాను పూర్తి వ్యతిరేకినన్నారు. తన చుట్టూ ఉన్న ఒకరిద్దరు, ఎంపీ చుట్టూ ఉన్న ఒకరిద్దరి వల్ల ఇప్పటి వరకు సమస్యలు వచ్చి ఉండొచ్చని, తన వైపు నుంచి అలాంటి సమస్యలు ఇకపై పునరావృతం కావని స్పష్టం చేశారు.

### ఏపీ మద్యం కుంభకోణం..

## రూ.441 కోట్ల ఆస్తుల అటాచ్

తొలగించి, ఫేవర్ బ్రాండ్లకు ప్రత్యేక ఆర్డర్లు ఇచ్చినట్లు విచారణలో ఈడీ అధికారులు గుర్తించారు. ప్రతి కేసుపై 15 నుంచి 20 శాతం వరకు కిక్ బ్యాక్ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. కమిషన్ ఇవ్వని కంపెనీలకు సప్లై ఆర్డర్లు నిలిపివేసినట్లు ఈడీ గుర్తించింది.

### భారత్ తీర సమీపంలో..

## 1.5 కోట్ల బ్యారెళ్ల రష్యా చమురు

బ్యారెళ్ల చమురున్న డజనుకు పైగా ట్యాంకర్ నౌకలు బయల్దేరినట్లు బ్లూమ్‌బెర్గ్ కథనం వెల్లడించింది. అరేబియా సముద్రం మీదుగా మరికొన్ని రోజుల్లో అవి భారత్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో డజనుకు పైగా ముడి చమురు ట్యాంకర్లు భారత్ తీరానికి సమీపంలో ఉన్నాయి. మరో వారం రోజుల్లో అవి ఓడరేవులకు చేరుకునే అవకాశం ఉంది. దాదాపు 7 మిలియన్ బారెళ్ల రష్యన్ చమురును మోసుకెళ్లే మరో 8 నౌకలు కూడా సింగపూర్ సముద్రప్రాంతంలో నిలిచిఉన్నాయి. అవికూడా త్వరలో భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలుకు అమెరికా లైసెన్స్ జారీ చేయడానికి ముందే.. భారత ఓడరేవుల వైపు వచ్చే దిశగా రష్యా నౌకలు తమ గమ్యస్థానాలను మార్చినట్లు బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. 2022 నుంచి రష్యా చమురును భారత్ గణనీయంగా దిగుమతి చేసుకుంటుంది. అయితే.. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇటీవల ఈ దిగుమతులు తగ్గాయి. ప్రస్తుతం పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ క్రమంలోనే రష్యా మళ్లీ ఎగుమతి చేస్తుండడంతో భారత్‌కు చమురు కష్టాలు తొలగిపోయే అవకాశం ఉంది.

### ఏపీలో అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కుల ఏర్పాటుకు

## కూటమి ప్రభుత్వం సిద్ధం

స్టూడియోస్ వంటి భారీ ప్రాజెక్టులకు రూ. 35,000 కోట్ల నుండి రూ. 60,000 కోట్ల వరకు పెట్టుబడి అవసరమవుతుందని పేర్కొన్నారు.ఇటువంటి ప్రాజెక్టులను ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్ సంస్థలే నిర్వహిస్తాయని, ప్రభుత్వం కేవలం భూమి కేటాయింపు, అనుమతులు, రాయితీలు మాత్రమే కల్పిస్తుందని వివరించారు. ప్రస్తుతం భారతదేశంలో పర్యాటకుల సగటు ఖర్చు చేసే సామర్థ్యం (రూ. 20,000–21,000) అంతర్జాతీయ ప్రమాణాల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో వీటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా డిస్నీ వరల్డ్ మరియు యూనివర్సల్ స్టూడియోస్ వంటివి యూఎస్ఏలోని ఓర్లాండో, లాస్ ఏంజిల్స్, జపాన్ లోని టోక్యో, ఫ్రాన్స్ లోని పారిస్,చైనాలోని షాంఘై వంటి మెట్రో పాలిటన్ నగరాల్లో ఉన్నాయని ఈ సందర్భంగా వివరించారు.వీటి ఏర్పాటు డిమాండ్, సప్లై మీద ఆధారపడి ఉంటుందన్నారు.ఆయా దేశాల్లో రిటర్న్ ఉన్నాయి కాబట్టి వాటి ఏర్పాటుకు ఆస్కారం ఉందన్నారు. మన దేశంలో ఏర్పాటు చేయాలంటే పర్యాటకుల రాక, వారి ఖర్చు చేసే సామర్థ్యం ఎక్కువగా ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించామని, భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం రూ. 40 కోట్ల వరకు, 5--10 శాతం స్థిర మూలధన పెట్టుబడి సబ్సిడీ అందిస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. 100% స్టాంపు డ్యూటీ రీయింబర్స్‌మెంట్, 100 శాతం భూ వినియోగ మార్పిడి రుసుము మినహాయింపు, పారిశ్రామిక టారిఫ్ ప్రకారం విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ 7-15 ఏళ్ల పాటు 100 శాతం ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, 3 ఏళ్ల పాటు ఈపీఎఫ్, ఈఎస్ఐలలో 50-100 శాతం రీయింబర్స్‌మెంట్, మెగా,అల్ట్రా-మెగా ప్రాజెక్టుల కోసం కేసు ప్రాతిపదికన ప్రత్యేక రాయితీలు ఇస్తుందన్నారు. భారత దేశంలో ముంబై, బెంగళూరు, హైదరాబాద్ లలో ఈ తరహా పార్కులు నిర్వహిస్తున్న ఇమాజికా, వండర్ లా వంటి సంస్థలతో పర్యాటక శాఖ చర్చలు జరుపుతోందని.. వారు తిరుపతి మరియు విశాఖపట్నంలో ప్రాజెక్టులపై ఆసక్తి చూపారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. డిస్నీ వరల్డ్ తరహా ఏర్పాటుకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి హిక్సా, అరేబియన్ ట్రావెల్ మార్కెట్, ఐటీబీ బెర్లిన్, వరల్డ్ ట్రావెల్ మార్ట్ వంటి అంతర్జాతీయ రోడ్‌షోలతో పాటు ఢిల్లీలో జరిగిన సాటే( సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ టూరిజం ఎగ్జిబిషన్), హైదరాబాద్ లో జరిగిన ట్రావెల్ టూరిజం ఫెయిర్ (టీటీఎఫ్) వంటి జాతీయ, ప్రాంతీయ సదస్సులలో పాల్గొన్నామన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన విశాఖ భాగస్వామ్య సదస్సులో పర్యాటక శాఖ రూ. 18,448 కోట్ల విలువైన 102 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసిందని అందులో మూడు థీమ్ పార్కులకు సంబంధించినవని వివరించారు. ప్రత్తిపాడుఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించిన కర్నూతల గ్రామంలోని స్థలంలో వీటి ఏర్పాటుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపితే సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. పర్యాటక శాఖ పనితీరుపై, మంత్రి కందుల దుర్గేష్ సమర్థతపై ఎమ్మెల్యే రామాంజనేయులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## నెయ్యి కల్తీతో.. మహాపాపం చేశారు

నిబంధనలు మార్చేశారు. 2020 నుంచి 2024 వరకు కల్తీ నెయ్యిని కొనసాగించారు. నెయ్యి కల్తీ చేసి మహాపాపం చేశారు. తిరుమల వెళ్లే అన్యమతస్థులు శ్రీవారిపై నమ్మకం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. జగన్ మాత్రం అప్పట్లో సంతకం చేయకుండా తిరస్కరించారు. హిందువులకు జగన్, వైకాపా సభ్యులు క్షమాపణలు చెప్పాలి" అని ఆనం డిమాండ్ చేశారు. ఈ ప్రకటన పూర్తయిన తర్వాత శాసనమండలిని ఛైర్మన్ మోషేను రాజు నిరవధికంగా వాయిదా వేశారు.

## మెస్ ఛార్జీలు పెంచుతున్నాం

తరగతల వారీగా మెస్ ఛార్జీలు పెంచిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 3,4 తరగతులకు 33 శాతం ఛార్జీలు, 5-7 తరగతి పిల్లలకు 67 శాతం, 8-10 తరగతి విద్యార్థులకు 47 శాతం, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు 33 శాతం మేర మెస్ ఛార్జీలు పెంచామన్నారు. బీసీ హాస్టళ్ల మెస్ ఛార్జీల పెంపు ఆలోచన కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇదే విషయమై ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో చర్చించినట్లు తెలిపారు. హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఏ రకమైన పోషకాహారం అందించాలనే విషయమై న్యూట్రిషన్ నిపుణులతో చర్చిస్తున్నామన్నారు. దానికి అనుగుణంగా మెస్ ఛార్జీల పెంపు ఆలోచన చేస్తున్నామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం

మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే... ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ (రూా౫ా)అనే సంస్థకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

## అలరించిన శాసనసభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. నేతల పిల్లలతో మంత్రి నారా లోకేశ్ సరదాగా ఆటలు ఆడారు. ' ఆటవిడుపు' పేరిట ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బహుమతులు ప్రదానం చేశారు. బడ్జెట్ సమావేశాలు పూర్తయిన సందర్భంగా సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి పయ్యావుల కేశవ్ ఆత్మీయ విందు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ ప్రార్థనా గీతం ఆలపించారు.

### విద్య కోసం ప్రత్యేక

## ప్రణాళికలు రచిస్తున్నాం

వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఇరాన్ బేషరతుగా లొంగిపోవాల్సిందే

అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ పేర్కొన్నారు. అయితే, ఏయే దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. తమ ప్రాంతంలో శాశ్వత శాంతికి కట్టుబడి ఉన్నామని.. అయినప్పటికీ, తమ దేశ గౌరవం, సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

## సుఖోయ్ క్రాష్..

పాల్గొన్నాడు. ఆపరేషన్ ఆగిన 15 రోజుల తర్వాత ఆ విషయం మాకు తెలిసింది. ఆపరేషన్ జరిగినన్ని రోజులూ పూర్వేశ్ మాతో టచ్‌లో లేడు. భారత వాయుసేనలో పనిచేస్తున్నందుకు, యుద్ధ విమానాలు నడుపుతున్నందుకు ఎంతో గర్వంగా ఫీల్ అయ్యేవాడు. మాతో ఆ అనుభవాలను పంచుకునేవాడు. బుధవారమే మేం అతడితో మాట్లాడాం. సుదీర్ఘ కాలం దేశానికి సేవలందించాలని ఆశించాడు. కానీ ఆ కల తీరలేదు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన నా బిడ్డ స్ఫూర్తిగా నిలుస్తాడు" అంటూ రవీంద్ర భావోద్వేగానికి గురయ్యారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ పూర్వేశ్ స్వస్థలం. పది రోజుల క్రితమే కుటుంబ సభ్యులు నిర్వహించిన గెట్‌టుగెదర్‌లో సంతోషంగా గడిపారు. గురువారం రాత్రి సుఖోయ్ ఆచూకీ లేకుండా పోయింది. ట్రెనింగ్ మిషన్‌లో భాగంగా జొర్హాట్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయిన వెంటనే మిస్ అయింది. 60 కి.మీ. దూరంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పూర్వేశ్‌తో పాటు స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ ప్రాణాలు కోల్పోయారు.

## అభివృద్ధికి అవరోధంగా ఉన్న చట్టాలు రద్దు

బడ్జెట్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాం. ఎన్డీఏ పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో వెళ్ల బట్టే అనుకున్నది సాధించగలిగాం. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ శాసన సభకు రాకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటి.? ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయి. ఈ నిబంధనలన్నీ రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నాయి. ఇవన్నీ తెలియకుండానే రాజకీయం చేస్తున్నారు. గత పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయి. అలాంటి పరిస్థితిని చక్కదిద్ది గాడిన పెట్టాం. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం నిధులు దారి మళ్లించారు. ఒక్క జల జీవన్ మిషన్‌లోనే రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారు. ఆ పథకానికి 5 ఏళ్లలో చేసిన ఖర్చు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. మేం అధికారంలోకి వచ్చాక పథకం సమయాన్ని పొడిగించాలని కోరాం. ఇంటింటికీ కుళాయి ఇచ్చేలా ఈ జల్ జీవన్ మిషన్‌ను ప్రణాళిక చేశాం. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

#### అధిక వడ్డీలకు ప్రభుత్వ ఆస్తులు తాకట్టు ప్రజాధనం దుర్వినియోగం

'ప్రజలకు మెరుగైన సుపరిపాలన ఇచ్చేందుకు నిరంతరం పోరాటం చేశాం. గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. ఎమ్మార్వో ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులను తాకట్టు పెట్టారు. 12, 13 శాతంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని దుర్వినియోగం చేశారు. రూ.43,298 కోట్ల విలువైన అప్పులకు ప్రభుత్వం రీ షెడ్యూలు చేయించాం. తద్వారా రూ.328 కోట్ల మేర ఆదా అవుతుంది. మరో రూ.1 లక్ష కోట్ల మేర అప్పులు కూడా రీ షెడ్యూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దీని వల్ల రూ.1,658 కోట్ల వెసులుబాటు వస్తుంది. ఈ నిధులతో మరో సంక్షేమ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంటుంది. ఒక వ్యక్తి తన స్వార్థంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసేశారు. గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీళ్లు ఇస్తాం. కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్‌లో పెట్టాం. మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుంది. వచ్చే సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. కేంద్ర నిధులతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. తొలిసారి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి వచ్చింది. స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తోంది' అని ముఖ్యమంత్రి తెలిపారు.

#### గత పాలనలో ట్రూ అప్.. కూటమి వచ్చాక ట్రూడౌన్

'రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. 20 నెలల్లో దీనికి అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. హంద్రీనీవాకు రూ.3850 కోట్లు ఖర్చు చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. అనంతపురం లాంటి జిల్లాకు 55 టీఎంసీల నీటిని తీసుకువెళ్లాం. ప్రస్తుతం వేసవి వచ్చినా 628 టీఎంసీల నీరు వివిధ రిజర్వాయర్లలో నిల్వ ఉంది. సమర్థ నీటి నిర్వహణతోనే ఇది సాధ్యమైంది. భూగర్భజలాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా గణనీయంగా పెరిగాయి. రాష్ట్రంలో 2.96 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగేలా వివిధ సంరక్షణా చర్యలు చేపట్టాం. భూగర్భ జలాలు పెరగటం వల్ల వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గింది. ఆ మేరకు వ్యయాన్ని ఆదా చేసుకున్నాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కరెంటు ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల కరెంటు ఛార్జీల భారం ప్రజలపై మోపారు. ట్రూ అప్ భారం వేస్తే చరిత్రలో తొలిసారి మేం ట్రూడౌన్ చేశాం. రూ.4420 కోట్ల మేర ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపకుండా చర్యలు తీసుకున్నాం. పీఎం సూర్యఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర ప్యానెళ్లు ఏర్పాటు చేసి ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. యూనిట్ కొనుగోలు ధరను రూ. 5.19 నుంచి 4.80కు తగ్గించేలా చర్యలు చేపట్టాం. అగ్రిటెక్‌తో వ్యవసాయ రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.1 లక్ష కోట్లతో ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ జిల్లాలను హార్టీ కల్చర్ హబ్‌గా పూర్వోదయ పథకం కింద అభివృద్ధి చేస్తాం' అని సీఎం తెలిపారు.

#### ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ బెన్‌ఫిట్ కార్డు

'ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వాలనే పది సూత్రాలతో 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పన చేశాం. ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. త్వరలోనే ప్రతీ కుటుంబానికి ఫ్యామిలి బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం కార్డును కూడా జారీ చేస్తాం. కేంద్రం, రాష్ట్రం అందించే పథకాలన్నిటినీ ఈ కార్డు ద్వారా ఇంటిగ్రేట్ చేస్తాం. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. సర్క్యులర్ ఎకానమీతో వ్యర్థాల ద్వారా సంపద సృష్టిస్తున్నాం. ఇటీవలే వివాదాల పరిష్కారించేలా మధ్యవర్తిత్వంపై ఓ సదస్సు జరిగింది. మధ్యవర్తిత్వంపై దృష్టి పెట్టాలని సూచనలు వచ్చాయి. వివాదం పరిష్కారం అయితే రూ.10 వేల ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించాం. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేసి అవినీతిని కట్టడి చేశాం. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను రద్దు చేస్తున్నాం అవసరమైన మార్పులు చేస్తున్నాం. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపింది. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు మాత్రమే వేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం చర్యలు తీసుకున్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలలు నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం కూడా జరుగుతోంది. 9 కోట్ల పని దినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగింది. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు.

#### వైట్ కాలర్ క్రైమ్స్, సోషల్ సైకోలు అరాచకం

'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నాం. సుప్రీంకోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తాం. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నాం. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారు. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాను. మావోయిస్టులను కట్టడి చేశాం, ఫాక్షనిజం రూపుమాపాం తద్వారా ప్రగతి సాధించాం' అని సీఎం తెలిపారు.

#### పెళ్లికి వెళ్లి రప్పా రప్పా అంటూ దాడులు చేయడం ఎక్కడి సంస్కృతి?

'రాష్ట్రంలో ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చింది. ఓ రాజకీయ నాయకుడు పర్యటన చేస్తే రప్పా రప్పా అంటున్నారు. పెళ్లికి వెళ్ళి రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రత కోసం వెళ్లిన ఎస్ఐ గాయపడినా పట్టించుకోవటం లేదు. గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకుని తిరిగే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారు. రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి, టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్ల దూరాన్ని 6-7 గంటల పాటు ప్రయాణిస్తారా ఎవరైనా.? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అని సీఎం వ్యాఖ్యానించారు

#### రెండు కొండలన్నప్పటి నుంచే కుట్రలు

'తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారు. ఇది తెలియకుండా జరిగిన వ్యవహారం కాదు. కుట్రతోనే కావాలని చేసిన నేరం. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోంది. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదిక కూడా అది కల్తీ నెయ్యి అని స్పష్టంగా తేల్చి చెప్పింది. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి తిరుమల నైవేద్యం కల్తీ చేసి ఏడుకొండల స్వామికి క్షమాపణలు చెప్పరా? మత సామరస్యాన్ని గౌరవించకుండా.. క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా?' అని సీఎం నిలదీశారు.

#### వ్యక్తిగత ప్రవర్తనతో చెడ్డ పేరు తేవొద్దు

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధాలతో మన మార్కెట్లు ప్రభావితం అవుతున్నాయి. ఎగుమతులు పడిపోవటంతో అరటి ధర తగ్గిపోయింది. చమురు ధరల వల్ల కూడా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజాప్రతినిధులు-అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. కూటమిగా వెళ్లి ప్రజల మద్దతుతోనే అంతా గెలిచామని గుర్తుంచుకోవాలి. వ్యక్తిగత ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి, పార్టీలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరుతున్నాను. 15 ఏళ్ల పాటు ఎన్డీఏ కూటమి కొనసాగితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నారు. కూటమిగా మనకు ఓ అజెండా ఉంది. 2029లోనూ మనం గెలిచి 2047 లక్ష్యాలను సాధించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఎడిటర్ వాయిస్

## అంతులేని అమెరికా అమానుషాలు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అగ్ర నాయకులను హతమార్చాయి. చిన్నారులపై బాంబులు వేయడంతో సహా ఇరాన్ ప్రజలను పలు విధాల భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేసిందేనని ఈ భయానక అమానుషాలను చూస్తే అనిపిస్తోంది.పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థుల శిబిరాల పైన బాంబులు వేసి, మూకుమ్మడి హత్యలు చేయడం ఇజ్రాయెల్‌కు పరిపాటి. ఇరాన్‌లోనూ అటువంటి ఘోరాలు చేస్తున్నా ఇరానియన్లు తమను విమోచన ప్రదాతలుగా ఆహ్వానిస్తారని అమెరికా-ఇజ్రాయెల్ ద్వయం విశ్వసిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 సంవత్సరాల్లో, అనేక దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా ప్రయత్నించింది.ఈ క్రమంలో సంభవించిన ఏ ఒక్క యుద్ధంలో కూడా అమెరికా గెలవలేదు. ఊహకందనంత మారణహోమం తర్వాత కూడా అమెరికా తోక ముడుచుకుని పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వియత్నాం,అఫ్ఘానిస్థాన్‌లో అమెరికాకు ఎదురైన పరాజయాలే అందుకు ఉదాహరణలు.నిన్నగాక మొన్న వెనెజువెలా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకువెళ్లారు.ఆ చర్య అమెరికా దురహంకారానికి ప్రతీక.సద్దాం హుస్సేన్‌ను భయంకరంగా ఉరితీశారు. లిబియా అధినేత గడాఫీని నడిరోడ్డు మీద హతమార్చారు. ఒసామాబిన్ లాడెన్‌ను అమెరికా సైనికులు కాల్చి చంపారు. ప్రపంచ ప్రజలు ఈ ఘటనలను టెలివిజన్‌లో చూశారు. తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన ప్రతి ఒక్కరినీ నిర్దాక్షిణ్యంగా అంతమొందిస్తామని ఆ చర్యల ద్వారా ప్రపంచ దేశాలను అమెరికా హెచ్చరించింది.

తొలుత తమకు నమ్మకస్తుడైన మిత్రుడిగా ఉండి, ఆ తరువాత తమ ప్రయోజనాలను దెబ్బతీసినందుకు ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ మెడ విరగ్గొట్టారు. అమెరికా సమకూర్చిన ఆయుధాలను కుర్దులకు వ్యతిరేకంగా సద్దాం ప్రయోగించాడు.వారిని ఊచకోత కోశాడు. ఆ హత్యాకాండను ఆపేందుకు అమెరికా ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పైగా అమెరికా విషవాయువులను తయారుచేసే యంత్రాంగాలనూ సమకూర్చింది. కుర్దులకు వ్యతిరేకంగా జరిగిన అమానుష హత్యాకాండకు సద్దాం మాత్రమే బాధ్యుడు కాడు. అతడిని ప్రోత్సహించిన అమెరికా అధ్యక్షులు రీగన్, బుష్ (సీనియర్) కూడా బాధ్యులే.


లిండన్ జాన్సన్,జనరల్ వెస్ట్‌మోర్‌ల్యాండ్, రాబర్ట్ మెక్‌నమారా, రిచర్డ్ నిక్సన్‌లు వియత్నాంలో జరిగిన దారుణాలకు పరోక్షంగా ప్రత్యక్షంగా కారకులే. మరి ఆ పెద్దమనుషులను ఎందుకు ఉరితీయలేదు? కనీసం వీళ్లెవ్వరి మీద కేసులు కూడా నమోదు కాలేదు కదా. పాట్రిస్ లుముం,సాల్వడార్ అలెండే (చిలీ),చేగువేరా (క్యూబా) మొదలైన నాయకుల హత్యలు, ఇండోనేసియాలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, లక్షలాది కార్యకర్తలు, మద్దతుదారుల హత్యలు; వియత్నాం,కంబోడియా,లావోస్ ప్రజల దారుణ హత్యలు సీఐఏ పర్యవేక్షణలోనే జరిగాయి. తాలిబాన్‌కు మద్దతు ఇచ్చినందుకు,అల్-ఖైదాను సృష్టించినందుకు బాధ్యులైన అమెరికా అధ్యక్షులను ఉరితీశారా? అఫ్ఘానిస్థాన్ మొత్తాన్ని నాశనం చేసి మరీ నిష్క్రమించారు కదా.

సరే, పాలస్తీనియన్ల రక్తం తమ చేతులకు అంటని అమెరికా అధ్యక్షుడు ఒక్కరైనా ఉన్నారా? ఎంత మంది నియంతలను అమెరికా తన అక్కున చేర్చుకోలేదు? మార్కోస్ (ఫిలిప్పీన్స్), సమోజా (నికరాగ్వా), బాటిస్టా (క్యూబా), సుహార్తో (ఇండోనేషియా) మహా నరహంతకులు.వీరందరినీ వాషింగ్టన్ ప్రభువులు సమాదరించారు. సీఐఏ పర్యవేక్షణలో వారికి రక్షణ కల్పించారు. లక్షలాది ప్రజల హత్యలకు బాధ్యులైన ఈ నరహంతకులే అమెరికాకు స్నేహితులు! బాగ్దాద్‌లో అమలుపరిచిన న్యాయసూత్రాలను అమెరికా అధ్యక్షులకూ వర్తింపజేస్తే వారిలో ప్రతి ఒక్కరూ ఉరిశిక్షకు అర్హులే.

చిలీ అధ్యక్షుడు పినోచెట్ కనీసం 30 వేల మంది మేధావులను హతమార్చాడు.ప్రెసిడెంట్ జార్జ్ బుష్ (సీనియర్), జేమ్స్ బేకర్ సీఐఏ హెడ్ ఆఫీస్ నుంచి చిలీలో జరిగిన మారణహోమాన్ని నేరుగా పర్యవేక్షించారు. బాగ్దాద్ సూత్రం ప్రకారం పినోచెట్,అతని జనరల్స్‌ను కనీసం 200 సార్లు ఉరితీయాల్సింది.అదే విధంగా 1970 నుంచి 2000 వరకు అమెరికా అధ్యక్షులు, సీఐఏ అధికారులూ ఉరికంబం ఎక్కి ఉండాల్సింది. ఇది వినడానికి ఎంత భయంకరంగా ఉన్నా ఈ 'న్యాయ'సూత్రాన్నే ప్రపంచమంతటికీ అమెరికా వర్తింపజేసింది.

అమెరికా నుంచి నిరంతర మద్దతును పొందిన ఏరియల్ షారోన్,లెబనాన్‌లోని షటిలా,సబ్రా క్యాంప్‌లలో పాలస్తీనా పౌరులను హత్య చేశారు.70 ఏళ్లుగా పాలస్తీనా జనాభాపై క్రూరమైన దౌర్జన్యాలకు పాల్పడినందుకు ఇజ్రాయెల్, రక్షణ మంత్రులు లేదా సైనికులు ఎవరూ ఉరితీయబడలేదు.

యూరోపియన్ ప్రభుత్వాలకు,అమెరికన్ మీడియాకు ఈ అమానుష సంఘటనలు ఏవీ కనబడవు. మిత్రరాజ్యాల 'ప్రెసిషన్ బాంబ్స్' వల్ల కాలి, కూలిపోయిన తన ఇంట్లో ముక్కలై వికృతంగా కాలిన మాంసపు ముద్దలుగా గోడలకు అతుక్కుపోయిన తన బిడ్డలను చూసి ఒక ఇరానియన్ తల్లి ఏడుస్తోంది. ఈ బాధ ఇంగ్లీషు లేదా అమెరికన్ తల్లి ఆవేదన కంటే తక్కువైతే ఉండదు. అయితే ఇరానియన్ తల్లి ఆంగ్లో-సాక్సన్ యాసలో ఇంగ్లీషులో ఏడవకపోవచ్చు కానీ, బ్లో-డ్రైడ్ హెయిర్, మేకప్, మెనిక్యూర్డ్ గోళ్లతో, సౌకర్యవంతమైన సౌండ్ బైట్‌లతో ఇంగ్లీష్‌లో ఏడ్వకపోవచ్చు. ఆమె అర్థంకాని విదేశీ భాషలో బుర్ఖా కింద అసహనంగా విలపించవచ్చు. కానీ ఆమె కన్నీళ్లు,వేదన,ఆమె హృదయ విదారకమైన బాధ, ఆమె కోపం అన్నీ అంతే నిజమైనవి, తీవ్రమైనవే. అసలైన విషాదం ఏమిటంటే, స్వేచ్ఛా ప్రపంచం అని పిలవబడే దేశాలు ఆ అమానుషాలను చూస్తూ మౌనంగా ఉండడమే. అమెరికా అజేయమైనది కాదు.సామాన్య ప్రజలే అంతిమ విజయం సాధిస్తారు.మానవాళికి వ్యతిరేకంగా జరిగిన ఈ నేరానికి నిరసనగా ప్రతి అమెరికా కంపెనీ, ఉత్పత్తులను బహిష్కరించాలి. తద్వారా అమెరికా సామ్రాజ్యవాదానికి పగ్గాలు వేయవచ్చు. అమెరికా పరిపాలన, సీఐఏ, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, న్యాయాన్ని స్థాపించడానికి ప్రయత్నించినప్పుడల్లా, వారు కనీసం లక్ష నుంచి 10 లక్షల మందిని చంపారు. బాగ్దాద్‌లో అమలుపరిచిన న్యాయ సూత్రాలను అమెరికాకు వర్తింపజేస్తే వాషింగ్టన్‌లోని పెన్సిల్వేనియా అవెన్యూలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన అమెరికా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,సీఐఏ అధికారులు, సైనికాధికారులను ఉరితీయడానికి తగినన్ని చెట్లు, టెలిగ్రాఫ్ స్తంభాలు లేవు. ముందుగా ట్రంప్‌కు,అతని మిత్రుడు నెతన్యాహుకు ఈ శిక్ష అమలుపరచాలి.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

### బాణసంచా పేలుళ్ల ఘటన క్షతగాత్రుల్లో

## మరో ఇద్దరు మృతి





### 28కి చేరిన మృతుల సంఖ్య

**సామర్లకోట, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలోని వేట్లపాలెం పేలుళ్ల ఘటనలో మృతుల సంఖ్య గురువారం నాటికి 28కి చేరింది. గత నెల 28న బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి 20 మంది అక్కడికక్కడే మృతిచెందగా 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి కాకినాడలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు చనిపోగా గురువారం పెద్దాపురం కొండయ్యపేటకు చెందిన మోర్తా జాన్ ఎలియాస్ శ్రీను(30), వేట్లపాలెం జగనన్నకాలనీకి చెందిన సప్పా సత్య వెంకటలక్ష్మి(35) చికిత్సపొందుతూ ప్రాణాలు విడిచారు. ప్రమాదంలో గాయపడిన ఒకరు సామర్లకోట సీహెచ్‌సీలో వైద్యం చేయించుకుని ఇంటికి వెళ్లగా.. మరొకరు కాకినాడలోని ప్రభుత్వాసుపత్రిలో, ఇంకొకరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## గచ్చిబౌలిలో పేలిన భారీ హీలియం గ్యాస్ బెలూన్..

### నలుగురికి తీవ్రగాయాలు




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** గచ్చిబౌలిలో భారీ హీలియం గ్యాస్ బెలూన్ పేలి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ప్రాంగణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన నలుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 'రంగ్‌దేసి హోలీ ఈవెంట్' కోసం రాహుల్ అనే నిర్వాహకుడు ఈ గ్యాస్ బెలూన్‌ను సమీపంలోని వేరొక చోట ఏర్పాటు చేసినట్లు నిర్ధరణ అయ్యింది. అది బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌కు కొట్టుకువచ్చి పేలింది. నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించాడనే ఆరోపణలతో రాహుల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సోషల్ మీడియాలో ఉగ్ర ప్రచారం.. ఇంజినీరింగ్ విద్యార్థి అరెస్ట్

**ముంబయి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగ్ర సంస్థలతో సంబంధమున్న ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్‌కు చెందిన నిషేధిత ఉగ్ర సంస్థలహ్యాండ్లర్‌లతో మహారాష్ట్రకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి అయాన్ షేక్ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లలో వారు పంపుతున్న ఉగ్ర సమాచారాన్ని అతడు సోషల్‌మీడియాలో ఇతర విద్యార్థులకు షేర్ చేస్తున్నట్లు వెల్లడించారు. నిందితుడి ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకొని.. ఫోరెన్సిక్ పరీక్షలకు పంపామన్నారు. అయాన్ షేక్‌కు ఉగ్ర హ్యాండ్లర్‌లతో సంబంధం ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఉగ్ర సంస్థ 'జైషే మహమ్మద్' చీఫ్ మసూద్ అజార్ ప్రసంగాలకు సంబంధించిన పలు వీడియోలు అతడి మొబైల్ ఫోన్‌లో ఉన్నాయన్నారు. ఈ వీడియోల ద్వారా యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహించడానికి, ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చడానికి ప్రయత్నించినట్లు తేలిందన్నారు. ఉగ్రవాదులకు సంబంధించిన ఎన్‌క్రిప్టెడ్ టెలిగ్రామ్ గ్రూపులలో ఇతర విద్యార్థులను చేర్చుతున్నాడన్నారు. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు యువకులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసుతో ఇంకెవరికైనా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా..

## మహిళ మెడలో గొలుసు చోరీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** హనుమకొండ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలోంచి దుండగులు బంగారు గొలుసు చోరీ చేశారు. అనంతరం అక్కడ నుంచి బైక్‌పై పరారయ్యారు. నిందితులు పారిపోతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

### హోలీ వేళ.. సోదరి ఇంటికి వచ్చి

## నరరూప రాక్షసుడి చేతిలో హతం

**విశ్వం వాయిస్ న్యూస్ :** మధ్యప్రదేశ్‌లోని దమోహ్ జిల్లా సమన్నా గ్రామంలో అత్యంత దారుణమైన ఘటన జరిగింది. రాష్ట్రంలో హోలీ పండుగ మరుసటి రోజున భాయీ దూజ్ అనే వేడుకను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ సోదరుల చేతికి పవిత్ర దారాన్ని కడతారు. పదహారేళ్ల భరత్ విశ్వకర్మ ఈ పవిత్ర దారాన్ని కట్టించుకునేందుకు గురువారం ఉదయం సమన్నా గ్రామంలోని తన సోదరి ఇంటికి వచ్చాడు. రోడ్డుపై వెళుతుండగా గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని గుడ్డా పటేల్ ఎదురుపడ్డాడు. భరత్‌పై అతడు ఇనుప రాడ్డు, సుత్తితో దాడి చేసి కొట్టి చంపాడు. ఈ దారుణహత్యను చూసి గ్రామస్థులు నిర్ఘాంతపోయారు. పటేల్ చేతిలో రాడ్డు, సుత్తి ఉండటంతో దగ్గరకు వెళ్లి ఆపేందుకు ఎవరూ సాహసించలేదు. మృతుడి శరీరంపై పడి రక్తం తాగుతున్న పటేల్‌ను చూసి గ్రామస్థులు భయంతో పరుగులు తీశారు. అతి కష్టం మీద పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. పటేల్ గతంలో భార్యను హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దమోహ్ ఎస్పీ హెచ్.ఆర్.పాండే తెలిపారు.

## విద్యుదాఘాతంతో ఏనుగు మృతి




**విల్లివాక్కం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈరోడ్ జిల్లా కడగనల్లి అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న పొలంలో విద్యుదాఘాతంతో ఓ ఏనుగు మృతి చెందినట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈరోడ్ జిల్లాకు చెందిన పుట్టుసామి అనే వ్యక్తి తన పొలంలోకి వన్యప్రాణులు చొరబడకుండా విద్యుత్ కంచెను ఏర్పాటు చేశారు. గురువారం ఆ మార్గంలో వెళ్లిన ఏనుగు.. విద్యుత్ కంచెకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పుట్టుసామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# బిజినెస్ వాయిస్

## మీరు సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?

వాహనం చరిత్రను గురించి కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రమాద రికార్డులు, బీమా క్లెయిమ్‌లు, యాజమాన్య సమాచారం వాహనం ఏదైనా పెద్ద నష్టాన్ని చవిచూసిందో లేదో వెల్లడిస్తుంది. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు ఎల్లప్పుడూ ముందుగా వాహహనం, దాని.. 2026లో ఉపయోగించిన కారు కొనడం తెలివైన నిర్ణయం కావచ్చు. కానీ మీరు దానిని కొనుగోలు చేసే ముందు పరిగణించవలసిన అనేక విషయాలు ఉన్నాయి. అందుకే ఉపయోగించిన కారు కొనడానికి ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.



**బడ్జెట్‌పై శ్రద్ధ వహించండి:**

ఉపయోగించిన కారు కొనాలని ప్లాన్ చేస్తున్నప్పుడు మొదటి అడుగు బడ్జెట్‌ను సెట్ చేయడం. భారతదేశంలో ఇందులో కారు ధర మాత్రమే కాకుండా రీ-రిజిస్ట్రేషన్, బీమా లేదా మైనర్ సర్వీసింగ్ వంటి అదనపు ఖర్చులు కూడా ఉండాలి. కొనుగోలుదారులు తరచుగా సీట్ కవర్లు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌లు లేదా అల్లాయ్ వీల్స్ వంటి ఉపకరణాలను పట్టించుకోరు. ఇది మొత్తం ఖర్చును పెంచుతుంది. అందుకే బడ్జెట్‌ను కలిగి ఉండటం ముఖ్యం.

**మీ అవసరాలను జాగ్రత్తగా చూసుకోండి:** ప్రతి కొనుగోలుదారుడి అవసరాలు భిన్నంగా ఉంటాయి. అలాగే వీటిని ముందుగానే గుర్తించడం ఎంపికలను తగ్గించడంలో సహాయపడుతుంది. కారు ప్రధానంగా నగరంలో ప్రయాణించడానికి లేదా సుదీర్ఘమైన రోడ్డు ప్రయాణాలకు ఉపయోగించబడుతుందా అని మీరే ప్రశ్నించుకోండి. మీకు ఏది ముఖ్యమో నిర్ణయించుకోండి. ఇంధన సామర్థ్యం, క్యాబిన్ స్థలం లేదా సౌకర్యం. పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి లేదా ఎలక్ట్రిక్ ఇంజిన్ మధ్య ఎంచుకోవడం కూడా ఒక ముఖ్యమైన దశ. ట్రాన్స్మిషన్ ఎంపిక - మాన్యువల్ లేదా ఆటోమేటిక్ - కూడా పరిగణించాలి. మీరు కారును చూసే ముందు మీ బడ్జెట్, అవసరాలకు తగిన మోడల్‌ను కనుగొనడానికి సమయం కేటాయించండి. పునఃవిక్రయ విలువను తనిఖీ చేయండి. అలాగే నిర్దిష్ట మోడల్‌లతో సాధారణ సమస్యలను అర్థం చేసుకోండి. నిర్వహణ ఖర్చులు చాలా ముఖ్యమైనవి. అందుకే భారతదేశంలో విడిభాగాల లభ్యత, ధరలు చాలా ముఖ్యమైనవి. మీరు చెల్లించాల్సిన దాని గురించి ఖచ్చితమైన అంచనాను పొందడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, స్థానిక డీలర్ల నుండి ధరలను సరిపోల్చండి. ఇలా తెలుసుకోవడం వల్ల మీరు డబ్బును ఆదా చేసుకోవచ్చు. లేకుంటే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

**టెస్ట్ డ్రైవ్ తీసుకోండి:** ఆన్‌లైన్ ఫోటోలు తప్పుదారి పట్టించేవిగా అనిపించవచ్చు. అందుకే వాహనాన్ని మీరే తనిఖీ చేసుకోండి. తుప్పు, డెంట్లు, రంగు మారడం, టైర్ అరిగిపోవడం కోసం తనిఖీ చేయండి. అన్ని డోర్స్, విండోలు, లైట్లు, డాష్‌బోర్డ్ పరికరాలు సరిగ్గా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోండి. ఇంజిన్, బ్రేక్‌లు, సస్పెన్షన్‌ను తనిఖీ చేయడానికి విశ్వసనీయ మెకానిక్‌ను నియమించుకోండి. మీరు సంతృప్తి చెందిన తర్వాత, కనీసం 5-10 కిలోమీటర్ల టెస్ట్ డ్రైవ్ తీసుకోండి. క్లచ్, గేర్, స్టీరింగ్, సస్పెన్షన్‌ను పూర్తిగా తనిఖీ చేయండి.

**వాహన చరిత్రను తనిఖీ చేయండి:** అలాగే వాహనం చరిత్రను గురించి కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రమాద రికార్డులు, బీమా క్లెయిమ్‌లు, యాజమాన్య సమాచారం వాహనం ఏదైనా పెద్ద నష్టాన్ని చవిచూసిందో లేదో వెల్లడిస్తుంది. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు ఎల్లప్పుడూ ముందుగా వాహహనం, దాని యజమాని గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీకు కార్ల గురించి పెద్దగా అనుభవం లేకుంటే మెకానిక్, అనుభవం ఉన్న ఇతరులను తీసుకెళ్లి ఓసారి చెక్ చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**మార్కెట్ విలువ, ధరను తనిఖీ చేయండి:** మీరు పరిశీలిస్తున్న మోడల్‌కు సరైన ధరను కనుగొనడం చాలా ముఖ్యం. ప్రస్తుత ధరను తెలుసుకోవడానికి ఆన్‌లైన్ వాల్యుయేషన్ సాధనాలను ఉపయోగించండి లేదా మీ నగరంలోని ఆస్తులను సరిపోల్చండి. చాలా ఆకర్షణీయంగా అనిపించే డీల్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి. వాటిలో తరచుగా దాగి ఉన్న లోపాలు ఉంటాయి.

# ప్రేమా... దయాగుణానికి ప్రతీక రంజాన్

## లో వోల్టేజీ సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్స్ పరిశీలనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంజాన్ మాసం ప్రేమ... దయాగుణాలకు ప్రతీకంగా పరిగణించబడుతుందని... ఇది ముస్లింలకు పవిత్రమైన ఉపవాస కాలం, దానధర్మాలు, కరుణ, సానుభూతిని పెంపొందించే సమయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం 1వ డివిజన్ బత్తిన నగర్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా, ముస్లిం మైనారిటీ పెద్దలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మైనారిటీల రక్షణకు, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మసీదులు, ఈద్గాలు, కబర్స్తాన్ల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. మైనారిటీల అభివృద్ధి, విద్య, ఆర్థిక పురోగతికి ప్రత్యేక పథకాలు అమలు చేయనుందని గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని, తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద



నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రత పరమార్ధమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కాగా బత్తిన నగర్లో లో వోల్టేజీ సమస్య పరిష్కారం కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్స్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీజీయూలో "మైత్రి" యువజన సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో "మైత్రి" యువజన సాంస్కృతిక ఉత్సవాలు శుక్ర వారం నుంచి ప్రారంభమయ్యాయని విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ కె.శశికిరణ్ వర్మ తెలిపారు. గురువారం ఆయన వివరాలు వెల్లడిస్తూ ఈ నెల 6,7 తేదీలలో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఉత్స వాలలో భాగంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి వివిధ క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడా పోటీలలో పురుషులు, మహిళలకు 100, 200, 400, 800 మీటర్ల స్ప్రింట్స్, లాంగ్ జంప్, హై జంప్, చదరంగం, టెన్నిస్ (సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్), షాట్‌పుట్, డిస్కస్, జావెలిన్ త్రో, టేబుల్ టెన్నిస్, కబడ్డీ, కోకో, రిలే 4×100, 4×400 మీటర్ల పోటీలు నిర్వహించనున్నారు. అదనంగా పురుషులకు వాలీబాల్, బాస్కెట్‌బాల్ పోటీలు, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మ్యూజిక్, డాన్స్, స్కిట్, మిమిక్రీ, మైమ్, షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహించనున్నారు. మహిళలకు ప్రత్యేకంగా రంగోలి పోటీలు కూడా ఉంటాయని తెలిపారు. ఈ మైత్రి ఉత్సవాలు విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఇతరులతో స్నేహ సంబంధాలు పెంపొందించు కోవడానికి మంచి వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. పోటీలలో విజేతలకు ఉత్తేజకరమైన బహుమతులు అందజే యనున్నట్లు చెప్పారు. ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు తెలుగు సినీ నటీమణులు మీనాక్షి చౌదరి, ఫరియా అబ్దుల్లా, హీరో మరియు దర్శకుడు తరుణ్ భాస్కర్, దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ తో పాటు పలువురు సినీ రంగ ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జీజీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ యు. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ పి.ఎం.ఎం.ఎస్. శర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, మైత్రి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.డి. ధనరాజు, కో-కోఆర్డినేటర్ డాక్టర్ పి.జి. రామానుజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జడ్జి శ్రీలక్ష్మీ

## రోగులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మీ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు తదితర అంశాలపై సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా కోలుకున్న వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలి పేందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని శ్రీలక్ష్మి తెలిపారు. అనంతరం మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్న కార్యదర్శి, వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే రోగులు త్వరగా కోలుకునే అవకాశముందని పేర్కొన్నారు.

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని

# రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టి బలిజల పితహామహుడు, ఆరాధ్యుడు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి కాంశ్య విగ్రహాన్ని ఆయన స్వగ్రామమైన కోనసీమ జిల్లా బోడసకుర్రు గ్రామములో ఏర్పాటు చేయాలని బోడసకుర్రు, పాశర్లపూడి మధ్య గల వంతెనకు దొమ్మేటి వెంకటరెడ్డి వారధి గా నామకారణం చేయాలనీ కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కొణిదల పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు వినతిపత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలముగా స్పందించి తప్పక నెరవేరుస్తానని హామీ ఇవ్వటం జరిగింది.

# 'బార్'ను వేరే ప్రాంతానికి తరలించాలి

## గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో ప్రజా సంఘాలకు వ్యతిరేకంగా నూతనంగా బార్ ఏర్పాటు
## నూతనంగా ఏర్పాటు చేసిన బార్ వద్ద మహిళా సంఘాలు ఆందోళన - బార్ తరలించే వరకు మహిళా సంఘాల తో ఆందోళన నిర్వహిస్తాం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొంతకాలంగా గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో బారు ఏర్పాటు చేయవద్దంటూ ప్రజా సంఘాల ఆందోళన నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా గురువారం నూతనంగా బార్ ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన బార్ ను వెంటనే వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. రాజమండ్రి ఆల్కట్ గార్డెన్స్ లో ఉన్న గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బార్ ను వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ మహిళా సంఘాలు ఆందోళన నిర్వహించారు. హూమన్ రైట్స్ ప్రొడక్షన్స్ సొసైటీ నాయకురాలు ఎల్లమెల్లి ఝాన్సీ కేతపల్లి సీతామాలక్ష్మి మాట్లాడుతూ రాజమండ్రి ఆల్కట్ గార్డెన్ లో గల గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో "బార్" పెట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం దారుణమని అన్నారు. ప్రజల నివాసస్థలంలో బార్ కి అనుమతి ఇవ్వడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతం అంతా బ్లేడ్ బేచ్, పిక్ పాకెటర్స్, గంజాయి సేవించే వారు ఎక్కువగా తిరుగుతూ తరచూ గొడవలు జరుగుతాయని తెలిపారు. రాత్రి సమయాలలో దొంగతనాలు జరిగే



ప్రదేశమని వివరించారు. ప్రభుత్వం ఆ ప్రాంతంలో బార్ ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గేదెల నూకరాజు కళ్యాణమండపంలో బార్ ను వేరే ప్రాంతానికి తరలించుకుంటే మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు నూతనంగా ఏర్పాటు చేసిన వారు వద్ద ఆందోళన నిర్వహించారు.

# పాలతోడులో గ్రావెల్ రోడ్లకు శంకుస్థాపన



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం పాలతోడులో గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఎంపీటీసీ గంగరాజు దేవి ప్రసాద్ శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ దేవీ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్లకు మాహర్దాస కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని, అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి ప్రభుత్వం ఒకదాని వెంట ఒకటి చక్కదిద్దుకుంటూ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్లు సమస్యలపై నిరసన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈస్ట్ గోదావరి జిల్లాలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లు తమ సర్వీస్ మేటర్స్‌కు సంబంధించిన ముఖ్యమైన సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రమోషన్ ఛానల్ ఫిక్సింగ్, మరియు బేసిక్ పే ఫిక్సింగ్ అంశాలపై ప్రభుత్వం త్వరితగతిన స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ స్థాయిలో భూ సర్వేలు నిర్వహించడం, భూ రికార్డులను నిర్వహించడం, ప్రజలకు భూసంబంధిత సేవలు అందించడం వంటి కీలక బాధ్యతలను గ్రామ సర్వేయర్లు నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు వారికి సరైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బేసిక్ పే ఫిక్సేషన్ విషయంలో కూడా స్పష్టత లేకపోవడంతో వారి ఉద్యోగ భద్రత మరియు భవిష్యత్తు పురోగతి విషయంలో అనిశ్చితి నెలకొంది. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ సర్వేయర్లకు స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని, బేసిక్ పేను న్యాయంగా ఫిక్స్ చేసి అమలు చేయాలని, వారి సర్వీస్ మ్యాటర్స్‌ను త్వరితగతిన పరిష్కరించాలని ఈస్ట్ గోదావరి జిల్లా గ్రామ సర్వేయర్లు నిరసన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మేము మా విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నాం... కానీ మా హక్కులు మాత్రం మాకు అందడం లేదు. వెంటనే ప్రమోషన్ ఛానల్ మరియు బేసిక్ పే ఫిక్సేషన్ అమలు చేయాలి" అని కోరారు.

# అడపా దుర్గా ప్రసాద్‌కు పిహెచ్‌డి అవార్డు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ జియో సైన్సెస్ నుండి అడపా దుర్గాప్రసాద్ పిహెచ్.డి. అవార్డును అందుకున్నారు. దుర్గాప్రసాద్ కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి అవార్డు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేస్తూ "పశ్చిమ భారతదేశంలోని కచ్‌లోని మిలియోలైట్ నిక్షేపాల నుండి లేట్ క్వాటర్నరీ పాలివో ఎన్విరాన్మెంట్ చిక్కులు" అనే తన థీసిస్ పై పరిశోధన పూర్తి చేశారని చెప్పారు. ఎక్స్ట్రా మ్యూరల్ కేటగిరిలో ఫుల్ టైం పిహెచ్.డి. చేశారని, గైడ్స్ గా గుజరాత్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సీస్మోలాజికల్ రీసెర్చ్ డాక్టర్ ఫల్గుణి భట్టాచార్య, ఆదికవి నన్నయ యూనివర్సిటీ జియో సైన్సెస్ ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. విభాగ అధ్యాపకులు దుర్గాప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నన్నయ ఖోఖో పోటీలకు విశేష స్పందన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో ఉమెన్ ఇంటర్ కాలేజియేటర్ కంఛాంపియన్షిప్ అండ్ యూనివర్సిటీ టీం సెలక్షన్స్ కు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి గోదావరి జిల్లాలోని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాల నుండి 16 జట్లు, 240 మంది పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను విశ్వవిద్యాలయం జట్టుగా ఎంపిక చేసి కర్ణాటకలోని దేవాంగరే యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి హాజరై సౌత్ జోన్ పోటీలుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఖోఖో క్రీడా ద్వారా చక్కని శారీరక వ్యాయామం, ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. మండుటెండను కూడా లెక్క చేయకుండా ఎంత ఉత్సాహంతో మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్ గా ప్రిన్సిపాల్ డా పి విజయనిర్మల ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎం. వి. వి. ఎం. య౹౹. ఫణీంద్ర, అబ్జర్వర్ మేజర్ డా. ప్రమీలారాణి, సెలక్షన్స్ కమిటీ మెంబర్స్ ధర్మేంద్ర, పట్టాభి వ్యవహరించారు.

# అదర గొట్టిన ఆటవిడుపు..

## అల్లూరి సీతారామరాజు వేషధారణలో అలరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ పోటీపడి తమ ప్రతిభలను ప్రదర్శించిన ప్రజా ప్రతినిధులు





**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల చివరి రోజు సందర్భంగా నిర్వహించిన ఆట విడుపు కార్యక్రమం ఆధ్యాంతం కన్నుల పండుగగా.. సరదాగా... ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. అల్లూరి సీతా రామరాజు వంటి మహనీయుల ధైర్య సాహసాలు, దేశభక్తి యువతకు ఆదర్శ మని అన్నారు. శాసనసభ సమావేశాల చివరి రోజు నిర్వహించిన ఆటవిడుపు కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వివిధ వేషధారణలతో పాల్గొని సందడి చేశారు. మంత్రి సుభాష్ అల్లూరి సీతారామరాజు వేషధారణలో కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అక్కడకు వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికా రులు మంత్రి సుభాష్‌ను అభినందించారు. ఆయనతో కలిసి ఫోటోలు దిగుతూ కార్యక్రమాన్ని ఆనందంగా గడిపారు. అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని సందడి చేశారు.

# చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్పీ రాహుల్ మీనా



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** బాణాసంచా సామాగ్రి తయారీ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ రాహుల్ మీనా నిబంధనలు పాటించకపోతే తయారీ కేంద్రాలను సీజ్ చేస్తాం. ఇకపై పోలీస్ రెవిన్యూ ఫైర్ శాఖల నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది ఇటీవల కాలంలో వేట్లపాలెం గతంలో కొమరిపాలెం మందు గుండు బాణాసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదాలు సంభవించి పలువురు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.దీనిలో భాగంగా కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ కొత్తపేట ఎస్సై జి సురేంద్ర లతో కలిసి కొత్తపేటలో మందు గుండు బాణాసంచా తయారీ కేంద్రాలను పరిశీలించారు. తయారీ కేంద్రం నుండి స్టోరేజ్ పాయింటు స్టాక్ పాయింట్లు ఎంతదూరంలో ఉన్నాయి, బాణాసంచా తయారు చేసే సమయంలో కూలీలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు తయారీ కేంద్రంలో ప్రాథమిక వైద్య పరికరాలు తదితర వివరాలను ఎస్పీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇకపై పోలీసు రెవెన్యూ ఫైర్ సంబంధిత శాఖల అధికారులతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్ని నిబంధనలు పాటిస్తున్నారా లేదా ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే లైసెన్స్ రద్దుచేసి తయారీ కేంద్రాలు సీజ్ చేసి యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు.

# జెడ్‌పి సీఈఓగా పదోన్నతి పొందిన డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్

## అభినందనలు తెలిపిన జిల్లా రవాణాధికారి డి.శ్రీనివాస్

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

గ్రామీణాభివృద్ధి సంస్థలో (డ్వామా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ జెడ్‌పి సీఈఓగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా రవాణాధికారి డి. శ్రీనివాసరావు వారి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలులో మధుసూదన్ చూపిన కృషి, పట్టుదల, పరిపాలనా నైపుణ్యం కారణంగానే ఈ పదోన్నతి లభించిం దని జిల్లా రవాణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లో కూడా అదే ఉత్సాహంతో పనిచేసి గ్రామీణాభివృద్ధికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. జిల్లా అభి వృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని మధు సూదన్ తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది కూడా మధుసూదన్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు.



# చిరతపుడిలో కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆవిడి గ్రామ శివారు చిరతపుడి గ్రామంలో జరిగిన కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు కంఠంశెట్టి శ్రీనివాస్ గుబ్బల మూర్తి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారిని గ్రామ పెద్దలు శాలువ కప్పి చిరు సత్కారం చేశారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామ శివారు జనపరెడ్డి వారి పాలెం లో జరిగిన కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో దరణాల రామకృష్ణ కంఠంశెట్టి శ్రీనివాస్ గుబ్బల మూర్తి నాగార్జున రావు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

### ఎన్ఎంఎంఎస్ పరీక్షలో

# కొమరగిరిపట్నం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



డిసెంబర్ నెలలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎమ్ఎమ్ఎస్) పరీక్షలో శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమరగిరిపట్నం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో పాఠశాల నుండి మొత్తం 14 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించి ఘన విజయం సాధించారు. ఈ ఫలితాలతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. సత్యనారాయణ ఎంపికైన 14 మంది విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించిన ఉపాధ్యాయుడు ఏ. దుర్గాప్రసాద్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. వాసు మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిబద్ధత, మార్గదర్శకత్వం, విద్యార్థుల కష్టపడి చదివే తత్వం వల్లే ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### బొల్లినేని హాస్పిటల్ కుమార్తె వివాహ ఫంక్షన్‌కు

# కొత్తపేట జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** బొల్లినేని హాస్పిటల్ డాక్టర్ ఆకాశం శివ ప్రసాద్ సత్య భామమణి దంపతుల కుమార్తె వివాహం యాస్ విపిసి ఫంక్షన్ హాల్ దివాన్ చెరువు రాజమండ్రి నందు జరిగిన వివాహ వేడుకలో పాల్గొని వధూవరులు సంజన, రాజీవ్‌లను ఆశీర్వదించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నామన రాంబాబు కొత్తపేట జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మట్టా వెంకట రమణ వై వి నరసింహారావు ఏడిద నాగబాబు బోలిశెట్టి మాధవ బోలిశెట్టి చిన బాబులు నామన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట కోర్ట్ ఆవరణంలో

# ఈనెల రెండవ శనివారం నేషనల్ లోక్ అధాలత్

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఏ సాయికుమారి సివిల్ జడ్జ్ సీనియర్ డివిజన్ వారు మరియు కె ప్రకాష్ బాబు వారి ఆధ్వర్యంలో ది 14/3/2026 అనగా ఈనెల రెండవ శనివారం రోజున నేషనల్ లోక్ ఆధాలత్ కొత్తపేట కోర్ట్ ఆవరణంలో కొత్తపేట నందు నిర్వహించబడును ఈ నేషనల్ లోక్ ఆధాలత్ లో కోర్టులో పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులు,రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ప్రిలిటికెషన్ కేసులు,ఎంసీ కేసులు, మొదలగునవి పరిష్కరించబడును అని మండల లీగల్ సర్వీస్ కమిటీ కొత్తపేట తెలియజేశారు.



### ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్షిప్‌కి

# ముగ్గురు విద్యార్థులు అర్హులు

**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండల పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పొందుటకు మండల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని మండల పరిషత్ నుండి శుక్రవారం అధికారులు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబాజీపేట నుండి 1. నూటుకుర్తి పాల్ గమానీయేలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండవరం నుండి 2. కుడిపూడి లలిత ఆదిత్య వీరకుమార్ 3. పితాని నాగ దుర్గ సత్య సురేష్ లు ఎంపికైనారు. వీరికి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సాలుకు 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలకు 48 వేల రూపాయలు విద్యార్థి వ్యక్తిగత ఖాతాకు కేంద్ర ప్రభుత్వం డిపాజిట్ చేస్తుంది. 11వ తరగతి 12వ తరగతి తప్పనిసరిగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతూ ఉండాలి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ తరఫున విద్యాశాఖ అధికారులు కే.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాయిరాం, పి. కేశవాచార్యులు ఉపాధ్యాయులు బెహరా సత్యనారాయణమూర్తి, చదళ్ళ ఫణి కుమార్, కత్తుల వెంకటేశ్వరరావు, పాటి వెంకటేశ్వరరావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

### పొడగట్లపల్లిలో

# త్రాగునీటి కష్టాలు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. పంచాయితీ కుళాయిలు వేలకు రాక వస్తాయో రావో తెలియక ఎదురుచూస్తూ గ్రామ మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ వారిని అడిగితే పైన రాజమండ్రి లో మోటార్లు రిపేర్ వచ్చినయి వస్తాయి అని చెబుతారు ఎన్నిరోజులకు మోటర్ రిపేర్ అవుతాయి ఎన్నిసార్లు మోటార్స్ రిపేరు అవుతాయో ఎప్పుడు నీళ్లు వస్తాయో తెలియక ఎదురు చూస్తూ దగ్గరలో పంచాయతీ బోరు ఎక్కడ లేక తాగునీటికి చాలా ఇబ్బందులకు గురవుతున్న పొడగట్లపల్లి ప్రజలు. పంచాయతీ నీరు రావడానికి ఒక పద్ధతి ఓ టైము లేక ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురు చూడవలసిన పరిస్థితి ఎదురైందని ప్రజలు చెబుతున్నారు. నెలలో ఎన్నిసార్లు రిపేరు వస్తాదో ఎన్ని రోజులు నీరు నీళ్లు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితిలో గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు చెబుతున్నారు. ప్రజలకు కనీసం అవసరమైన మంచి నీటిని కూడా సక్రమంగా అందించలేకపోతున్న పొడగట్లపల్లి గ్రామపంచాయతీ మీద అధికారులు మీద చర్యలు తీసుకుని పరిష్కార మార్గం చూపించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సమస్య తరచుగా ప్రతి నెల జరగడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామనితెలియజేసారు. ఒక ప్రక్క కూటమి ప్రభుత్వం పల్లెటూర్లకు ఎన్నో నిధులు కేటాయిస్తూ గ్రామ అభివృద్ధియే దేశ అభివృద్ధి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెబుతుంటే కనీస త్రాగునీరు లేక ప్రజలు ప్రతిసారి ఇలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు తెలియజేశారు.ఈ సమస్యను కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వారి వద్దకు ప్రజలు కలిసికట్టుగా తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నా మని పంచాయితీ పరిధిలో 6 వ వార్డు మహిళలు తెలియజేశారు.

### పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణీకుల భద్రతకు

# సపోర్ట్ రాడ్లు ఏర్పాటు



## జిల్లా రవాణాధికారి డి.శ్రీనివాస్

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పల్లెవెలుగు బస్సుల్లో మెట్ల వద్ద సపోర్ట్ రాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రవాణాధికారి డి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా రహదారి భద్రతా కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అమలాపురం ఆర్టీసీ డిపోను సందర్శించిన జిల్లా రవాణాధికారి, డిపో మేనేజర్ శర్మతో కలిసి పల్లెవెలుగు బస్సులను పరిశీలించారు. ప్రయాణీకులు బస్సులో ఎక్కే సమయంలో, ముఖ్యంగా మెట్ల వద్ద నిలబడి ప్రయాణించే పరిస్థితుల్లో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ సపోర్ట్ రాడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాడపల్లి రూట్‌లో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని మొదటగా రావులపాలెం డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సుల్లో ఈ సపోర్ట్ రాడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు డీటీఓ వెల్లడించారు. ఈ చర్యల ద్వారా ప్రయాణీకులు మెట్ల వద్ద సురక్షితంగా పట్టుకుని నిలబడే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. అలాగే త్వరలోనే అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని డిపోల పరిధిలో నడిచే పల్లెవెలుగు బస్సుల్లో ఈ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ప్రయాణీకుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, రవాణా శాఖ సమన్వయంతో ఈ చర్యలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్లెవెలుగు బస్సు మెట్ల వద్ద ఏర్పాటు చేసిన సపోర్ట్ రాడ్‌ను జిల్లా రవాణాధికారి పరిశీలించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా, ముమ్మిడివరంనియోజకవర్గం, కాట్రేనికోన మండలంలో ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి పి.నాగేశ్వరరావు కాట్రేనికోన, చెయ్యేరు పాఠశాలలను సందర్శించి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు సలహాలను అందించడం జరిగినది. విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సబ్జెక్ట్ టీచర్లకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులుఎమ్ వెంకటరమణ,ఎన్ కృష్ణమోహన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్.అంబటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతకు కరాటేనే కవచం : సిఐ పి.వీరబాబు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినుల భద్రత, ఆత్మరక్షణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలాపురం పట్టణంలోని కొంకాపల్లి హైస్కూల్ లో విద్యార్థినులకు ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) పై అవగాహన కల్పిస్తూ కరాటే శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వీరబాబు ప్రత్యేకంగా పాల్గొని విద్యార్థినులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థినులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే విద్యతో పాటు మానసిక ధైర్యం, శారీరక దారుఢ్యం కూడా ఎంతో అవసరమని ఆయన తెలిపారు. సమాజంలో ఎదురయ్యే వివిధ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ఆత్మరక్షణ విద్య ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ అంజి విద్యార్థినులకు కరాటేలోని ప్రాథమిక ఆత్మరక్షణ పద్ధతులను ప్రదర్శిస్తూ ప్రాయోగికంగా శిక్షణ ఇచ్చారు. విద్యార్థినులు ఎంతో ఆసక్తిగా పాల్గొని కరాటే మెళుకువలను నేర్చుకున్నారు. మహిళలు, బాలికలు తమ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, అవసరమైనప్పుడు ధైర్యంగా స్పందించే సామర్థ్యం పెంపొందించుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కొంకాపల్లి హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్.ఎం ఎం.ఎస్.ఎన్. ప్రసాద్, కరాటే మాస్టర్ అంజి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# ఆటోనగర్ మునిగిపోతుంది మహాప్రభో..!

## ఎంపీ తంగేళ్లను ఆశ్రయించిన ఆటోనగర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ - సానుకూలంగా స్పందించిన ఎంపీ

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** గత పది సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్నామని చినుకు రాలితే ఆటోనగర్ అంతా మునిగిపోతుందంటూ మమ్మల్ని ఆదుకోవాలని కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాసరావును శుక్రవారం ఉదయం ఎంపీ నివాసంలో ఆటోనగర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గరగా సత్తిబాబు నేతృత్వంలో అసోసియేషన్ సభ్యులు కలిసి తమ




వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే ఏపీఐఐసీ జెడ్ఎంకు ఫోన్ చేసి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎంపీకి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు జగదీష్ పెండెం సత్యనారాయణ, ఎస్కే వెంకటేశ్వర్రావు, రమణ, శ్రీనివాస్, ఉదయ్, గణేష్, ఆంజనేయులు, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 'వాలంటీర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి'

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో నుండి ప్రభుత్వానికి ప్రజలు మధ్య రథసారథిగా పనిచేస్తున్న వాలంటీర్లను కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు విధుల్లోకి తీసుకుని మాట నిలబెట్టుకోవాలని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు యడ్ల కుటుంబరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామ వార్డు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఏర్పాటైన రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2లక్షల55వేల మంది వాలంటీర్లు ప్రభుత్వ విధులు నిర్వహించే వారని, పెన్షన్లు రేషన్ పథకాల సమాచారం వంటి 25 కి పైగా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకి వెళ్లి ప్రజలకు అందేలా సేవలు చేశారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల సమయంలో కూటమి నాయకులు తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని గౌరవ వేతనాలు కూడా పెంచుతామని హామీ ఇచ్చారని, అయితే ప్రభుత్వం ఏర్పడి 24 గడిచిన హామీ నెరవేర్చక వాలంటీర్లు ఎదురుచూస్తున్నారన్నారు. వాలంటీర్లుగా పనిచేసిన వాళ్లంతా సరైన ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎప్పటికైనా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి స్పందించి వాలంటీర్లను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో పాటు గౌరవ వేతనం ఇచ్చి వాలంటీర్ల సేవలు వినియోగించుకోవాలని కోరారు.

### టెన్త్ విద్యార్థులకు బిట్ బ్యాంక్ స్టడీ మెటీరియల్

# అందజేసిన నారాయణ కాలేజ్

**కాకినాడ రూరల్ (కరప), విశ్వ వాయిస్ న్యూస్ :** కరప శ్రీ నక్క సూర్య నారాయణ మూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ టెన్త్ విద్యార్థులకు బిట్ బ్యాంక్ స్టడీ మెటీరియల్ అవసరమని కరప మాజీ ప్రెసిడెంట్ పోలిశెట్టి తాతీలు నారాయణ కాలేజీ యాజమాన్యానికి తెలియజేయగా వెంటనే వారు స్పందించి టెన్త్ విద్యార్థులకు బిట్ బ్యాంక్ స్టడీ మెటీరియల్




అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రథమ ఉపాధ్యాయురాలు నాగం రాజరాజేశ్వరి బిక్కిన దుర్గారాణి కాకినాడ పార్లమెంటరీ అడ్వైజరీ కమిటీ నెంబర్ దేవు వెంకటేశ్వరరావు, వేపకాయల తణుకుల రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణ కాలేజీ యాజమాన్యానికి పోలిశెట్టి తాతీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాదర్బార్‌కు పోటెత్తిన అర్జీదారులు

## మా నినాదం చెప్పింది చేసి చూపించే కూటమి ప్రభుత్వం.. : కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ రూరల్ పెనుమర్తి గ్రామంలో విజయ కనకదుర్గ ఆలయం ఎదురుగా ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడు, గారు తెలుగుదేశం పార్టీ రథసారధి మంత్రి నారా లోకేష్ బాబు, గారు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, గారు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది ప్రధాన సమస్యలు పీఎం కిసాన్ డబ్బులు పడటం లేదు దీపం పథకంలో వర్తించట్లేదని ఉద్యోగ-ఉపాధి అవకాశాలు, ఇల్లు స్థలాలు, డ్రైనేజీ నిర్మాణం, వైద్య సహాయం,బియ్యం కార్డు మంజూరు, కార్డుల్లో పేరు మార్పులు-చేర్పులు, పింఛన్లు, వంటి అంశాలపై మొత్తం 173 వినతులు అందాయి. వాటిలో పలు సమస్యలు వెంటనే పరిష్కరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణ, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాందేవు సీతయ్య దొర,ఏటుకూరి నాగమణి, కంచి మూర్తి లావణ్య, పొదరపు ఉమా, గుడాల లోవరాజు, జనసేన నాయకులు బిశెట్టి నారాయణరావు, వానపల్లి వెంకటరమణ, పింకే కిషోర్, పిల్లి వీరభద్రరావు, వాసంశెట్టి సత్తిబాబు, కర్రీ చిన్న, కాలదారి బుచ్చిరాజు,దవులూరి కృష్ణ కాంత్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు లోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రత్తిపాడు ఎస్సై ఎస్. లక్ష్మీకాంతం విద్యార్థినీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజని, స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని విద్యార్థినులకు వివరించారు. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రి సుభాష్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై

# తెలుగుదేశం పార్టీలోకి 70 మంది వైసీపీ కార్యకర్తలు చేరికలు

## సాదరంగా ఆహ్వానించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గం కె .గంగవరం మండలం దంగేరు గ్రామానికి చెందిన సుమారు 70 మంది వైసీపీ కార్యకర్తలు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరిపాలన దక్షత, ప్రజలకు అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు తమను ఎంతో ఆకర్షించాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి, నియోజకవర్గానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని సువర్ణమయంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం రేయింబవళ్లు కృషి చేస్తూ ఇప్పటివరకు రూ. 220 కోట్లకు పైగా అభివృద్ధి నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. రానున్న పుష్కరాలకు మరో 100 కోట్లు రానున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం



చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సర్పంచులు కొప్పిశెట్టి రమణ, కొత్తపల్లి అరుణ, కూటమి పార్టీ నాయకులు కాటే సుబ్రహ్మణ్యం, నిడదవోలు సుబ్రహ్మణ్యం, బలుసు శివప్రసాద్, దంగేటి నాగేశ్వరరావు, చొల్లంగి ఎదురులయ్య, కూటమి పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




### మైనర్ డ్రైవింగ్‌లపై

# తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఐ విద్యాసాగర్ ఆదేశాల మేరకు ఆలమూరు మండల పోలీస్ స్టేషన్‌లో మైనర్ డ్రైవింగ్‌లపై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ రోడ్లపై కనిపిస్తే కఠిన చర్యలు తప్పని ఎస్సై జి నరేష్ తెలియజేశారు.

### ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షలలో

# రావులపాలెం బాలికల పాఠశాల విద్యార్థులు విజయకేతనం

**రావులపాలెం విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి మెరిట్ స్కాలర్షిప్ పోటీలలో రావులపాలెం జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన ప్రతిభ కనబరిచి



ఆరుగురు విద్యార్థినులు స్కాలర్షిప్‌ను సాధించారని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోట సోమేష్, రావులపాలెం మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరాజు,నాగ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. జ్ఞానేశ్వరి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన స్కాలర్షిప్ పోటీల్లో తమ పాఠశాల చెందిన బి. దుర్గా లహరి, బి ఎన్ ఎస్ ఎస్ తేజస్వి, పి చైతన్య సత్య, మీ షిబా, కె శృతి,వై.నిషిత ఎంపీ కావడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో కూడా తమ విద్యార్థులు చదువుల్లోనూ కాంపిటేటివ్ పరీక్షల్లో కూడా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన బాషోత్సవాల్లో ఇంగ్లీష్ రీడింగ్ నందు ఫస్ట్ ప్రైజ్, స్పెల్బీలో జిల్లా సెకండ్ ప్రైజ్, హిందీ వ్యాచన పోటీల్లో ఫస్ట్ ప్రైస్, తమ పాఠశాల విద్యార్థులు సాధించారని తెలిపారు అంతేకాకుండా విజ్ఞాన వారోత్సవాల్లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో కూడా తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని వారి తెలిపారు ఈసందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు అబ్బిరెడ్డి అరుణశ్రీని, విద్యార్థినులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే లక్ష్యం

## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం విశేష కృషి చేయడం జరుగు తుందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సీతానగరం గ్రామం వేలంపేటలో ధన దుర్గ అమ్మ వారి జాతర సందర్భంగా "కంబాల కానుక-వనితలకు వేడుక"అనే కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలిత గ్రామంలోని మావుళ్ళమ్మ అలయంలో అమ్మవారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇటీవలే అమ్మవారికి 10 లక్షల రూపాయల వ్యయంతో, మూడున్నర కేజీలతో వెండి కిరీటం చేయించారు. కిరీటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలంపేటలో ధన దుర్గ అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో 650 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం బంగారు వరలక్ష్మి కానుక అనే పేరుతో మహిళలకు బంగారం రూపులు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి మహిళకు పట్టు చీర అందించాలనే సంకల్పంతో జాతర ఉత్సవాలు, పండుగలకు అమ్మవారి ప్రసాదం కింద పట్టు చీరలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, పేదల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు రాపాక వెంకట లక్ష్మీ, ఆళ్ల శివ నాగరాజు, సర్పంచ్ కొండ్రా ముత్యాలు, మాజీ జడ్పీటీసీ వలవల రాజా, పెందుర్తి అచ్చుత రామారావు, పాండు వీరన్న, గోపిశెట్టి అచ్చారావు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, పెందుర్తి దేవదాసు, బాలయోగి, నాగ రమేష్, వీరాంజలి, కండవల్లి సాయి, దేశాల నరేష్, తంటికొండ సురేష్, కృష్ణ కుమారి,డి. సుబ్బారావు, పచ్చారి రామకృష్ణ, లక్ష్మణ్ రావు, వాసు, చంటి, పోసయ్య, కొండ్రాపు శ్రీను, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.


### వాడపల్లి వేంకటేశ్వరస్వామికి

# 350గ్రాముల బంగారు మకరతోరణం సమర్పణ



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు బంగారు మకరతోరణాన్ని విరాళంగా సమర్పించారు. తణుకు వాస్తవ్యులు పుణ్యమూర్తుల రామచంద్ర స్వామి, శ్రీమతి సావిత్రి దంపతులు సుమారు 350 గ్రాముల బంగారంతో, దాదాపు రూ.60 లక్షల విలువైన మకరతోరణాన్ని తయారు చేయించి స్వామివారికి సమర్పించారు. దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుకు మకరతోరణాన్ని అందజేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన సంప్రోక్షణ కార్యక్రమం తర్వాత స్వామివారికి మకరతోరణాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల ఈ విరాళాన్ని ఆలయ అధికారులు అభినందించారు.

# మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ అస్వస్థతకు గురవ్వడంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది.

# డార్క్ స్టోర్స్ పర్యవేక్షణ ఎవరు చేస్తున్నారు

## వేగవంతమైన డెలివరీ పేరుతో అందించే వస్తువుల నాణ్యత ఎంత

## తాజాగా కల్తీ పాల సంఘటనతో ప్రాణాలు పోయిన వైనం - అసెంబ్లీలో ప్రస్తావించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆన్‌లైన్ ఆర్డర్‌లను వేగంగా డెలివరీ చేయడానికి స్విగ్గీ... ఇన్ స్టామా, బ్లింకిట్ వంటి సంస్థలు నడిపే డార్క్ స్టోర్స్ పర్యవేక్షణ ఎవరు చేస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈ అంశం గురించి ఎమ్మెల్యే వాసు అడిగారు. డార్క్ స్టోర్స్ లో సాధారణ ప్రజలకు ప్రవేశం ఉండదని గుర్తుచేసారు. అలాంటప్పుడు పండ్లు, కూరగాయలు, మాంసం వంటి నాణ్యత ఎంత, అవి ఎంతకాలం ఉంటాయి వంటి విషయాలను ఎవరు తనిఖీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో కల్తీ పాల సంఘటన అయన ప్రస్తావించారు 15 ఏళ్ల నుంచి పాల సరఫరా చేస్తున్న ఒక వ్యక్తి చేసిన తప్పు వలన ఎన్ని ప్రాణాలు కోల్పోయామో చూశామని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ఇప్పుడు అధికార యంత్రాంగం, ఉలిక్కిపడిందని, తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం ద్వారా మన ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకుందని అన్నారు. మరి డార్క్ స్టోర్స్ లో నిల్వ చేసే పాలు వంటి వాటికి పర్యవేక్షణ, అజమాయిషీ ఎవరు చేస్తారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఎందుకంటే తప్పు జరగక ముందే చర్యలు ఉండాలని ఆయన అన్నారు. సాధారణ కిరాణా షాప్ కి వెళితే కళ్ళతో చూసుకుని వస్తువులు కొనుగోలు చేస్తామని, మరి డార్క్ స్టోర్స్ లోకి వెళ్ళడానికి వీలుకానప్పుడు వాటి నాణ్యత, వాటి జీవితకాలం ఎలా తెలుస్తాయని అన్నారు. క్విక్ కామర్స్ వంటి వ్యాపార సంస్థలు ఎంతముఖ్యమో ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. అందుకే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు.

**కల్తీ పాలఘటనతో తనిఖీలు ముమ్మరం**

**రాష్ట్రంలో నాలుగు చోట్ల ఫుడ్ సేఫ్టీ లాబ్స్ పెడ్తున్నాం**
**ఎమ్మెల్యే వాసు ప్రశ్నలకు మంత్రి సత్యకుమార్ సమాధానం**

ఎమ్మెల్యే వాసు ప్రశ్నకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ, కల్తీ పాలఘటన దురదృష్టకరమని, అయితే తనిఖీలు ముమ్మరం చేశామని చెప్పారు. 2023-24లో 572 తనిఖీలు నిర్వహించగా, 2024-25 లో 688 తనిఖీలు చేయగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 745తనిఖీలు నిర్వహించినట్లు మంత్రి వివరించారు. తనిఖీలు చేయడంతో పాటు తేడాలుంటే ఎక్కడికక్కడ పెనాల్టీలు కూడా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. గిడ్డంగులనే డార్క్ స్టోర్స్ గా చెబుతారని, వీటిపై నిరంతరం విజిలెన్స్ ద్వారా తనిఖీలు జరుగుతుంటాయని స్వి గ్గీ లాంటి సంస్థలు డెలివరీ చేసే వస్తువులపై జీవితకాల గడువు గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందని అన్నారు. ఎఫ్ ఎస్ ఎస్ ఐ ద్వారా ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ పొందడం,వాటి నిబంధనలు పాటించడం చేయాలని అన్నారు. అయితే నిబంధనలు పూర్తిస్థాయిలో పాటించడం లేదన్నది వాస్తవమన్నారు. డాక్ స్టోర్స్ కి సంబంధించి 2023-24లో 17 తనిఖీలు 2024-25లో 27తనిఖీలు, 2025-26లో24తనిఖీలు జరిపినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు. తనిఖీలు నిర్వహించి పెనాల్టీలు వేస్తున్నప్పటికీ ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) మీద పర్యవేక్షణ కోసం అవకాశం లేకుండా పోయిందని, రాష్ట్ర విభజన వలన ఈ విభాగానికి తగినంత సిబ్బంది లేరని ఆయన చెప్పారు. 723మంది సిబ్బందికి 144మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక అనుమతి తీసుకుని 150నియామకాలు చేసినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీ తనిఖీకి లాబ్స్ కూడా లేవని ఆయన అన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్ పంపాల్సి వచ్చేదని, ఇపుడు కేంద్రప్రభుత్వ సహకారంతో విశాఖ, తిరుపతి, గుంటూరు, కర్నూల్ లో కూడా ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ పెడుతున్నట్లు ఆయన చెప్పారు. దీనివలన శాంపిల్స్ వెంటనే పరీక్షించి, కల్తీ వంటివి ఉంటె వెంటనే చర్యలు తీసుకోడానికి వీలవుతుందని ఆయన సూచించారు. అవకతవకలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

### మార్చి 16 నుంచి ఏప్రియల్ 1వరకు

# ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు

## జిల్లాలో 138 కేంద్రాల్లో అందుకు అనుసరించి విస్తృత ఏర్పాట్లు
## కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**మార్చి-2026 ఎస్ఎస్‌సి (10వ తరగతి) పబ్లిక్ పరీక్షలు ఈనెల 16వ తేదీ నుండి ఏప్రియల్ 1వ తేదీ వరకు జిల్లాలోని 138 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించ నున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఒకే సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 24,538 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. అందులో రెగ్యులర్ అభ్యర్థులు 13,322 మంది, ప్రైవేట్ అభ్యర్థులు 11,216 మంది ఉన్నారన్నారు. వారిలో అబ్బాయిలు 12,555 మంది, అమ్మాయిలు 11,983 మంది ఉన్నారని తెలిపారు. పరీక్షలను ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి తగిన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి-2026 ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా మరియు క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. పరీక్షల నిర్వహణకు పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్‌లకు 24 గంటల భద్రత, ప్రశ్నపత్రాల రవాణాకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని తహసీల్దార్లను ఆదేశించామన్నారు. మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీరు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, వైద్య శాఖ ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు కల్పించాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు.

**వాట్సాప్ ద్వారా హాల్ టికెట్లు:**

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం వాట్సాప్ గవర్నెన్స్ సేవల ద్వారా హాల్ టికెట్లు పొందే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఇందుకోసం 95523 00009 నంబర్‌కు "ఎఱ" అని మెసేజ్ పంపాలన్నారు. తదుపరి అందుబాటులో వచ్చే సేవల్లో "విద్యా సేవలు" ఎంపిక చేసి, "**SSC Hall Ticket**" పై క్లిక్ చేయాలి. అనంతరం విద్యార్థి అప్లికేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్‌లో పేరు, పుట్టిన తేదీ, ఫోటో, సంతకం వంటి వివరాలు సరిగా ఉన్నాయో లేదో విద్యార్థులు పరిశీలించుకోవాలని తెలిపారు. ఏవైనా తేడాలు ఉంటే వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల లాగిన్ ద్వారా కూడా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

### మైనారిటీ విద్యార్థులకు

# ఉచిత కోచింగ్ పొందే సువర్ణావకాశం

## టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సౌకర్యం కల్పిస్తుందని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు, టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ తెలిపారు.లక్ష్యాలను చేరుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశమన్నారు. ఆఫ్ లైన్ , ఆన్ లైన్ కోర్సులు ఉన్నాయన్నారు. ప్రవేశ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ ఇస్తారన్నారు. ఐఐటీ, జె ఇ ఇ, నిట్, ఏం సెట్, బిట్ సెట్, సి యూ సెట్ లకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన్ పార్సీ మతాలకు చెందిన మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సాయిబాబా ఆలయం రోడ్ ఆర్టీసీ కాలనీ రోడ్ నెంబర్ 1, ప్లాట్ నెంబర్ 31లో ఉన్న విన్నర్స్ అకాడమీ లో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఉచిత శిక్షణ పొందేందుకు డైరెక్టర్ ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### సాగు, త్రాగు నీటికి ఎటువంటి

# అంతరాయం రాకుండా చూడాలి

## ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకుని పైపులైను మరమ్మత్తులను పూర్తి చేయాలని సాగునీరు, త్రాగునీటికి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తులు బలరామకృష్ణ అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ పథకం ప్రత్యేక నివేదిక తయారు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణ చేపట్టవలసిన కీలక పనులు,ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. సీతానగరం మండలంలో కూనవరం, ఇనుగంటివారిపేట, బొబ్బిలంక, అశోక్ నగర్, రాజుపాలెం గ్రామాలలో అవసరమైన చోట బోర్వెల్స్, పైప్ లైన్స్ వంటి సదుపాయాలు సమకూర్చడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ పథకంపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### మైనారిటీ విద్యార్థులు సువర్ణావకాశాన్ని

# సద్వినియోగించుకోండి

## టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు. లక్ష్యాలను చేరుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశమన్నారు. అఫ్ లైన్, ఆన్ లైన్ కోర్సులు ఉన్నాయన్నారు. ప్రవేశ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ ఇస్తారన్నారు. ఐఐటీ, జెఇఇ, నిట్, ఏంసెట్, బిట్ సెట్ సి యూ సెట్ లకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన్ పార్సీ మతాలకు చెందిన మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సాయిబాబా ఆలయం రోడ్ ఆర్టీసీ కాలనీ రోడ్ నెంబర్ 1, ప్లాట్ నెంబర్ 31లో ఉన్న విన్నర్స్ అకాడమీ లో విన్నర్స్ అకాడమీ లో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఉచిత శిక్షణ పొందేందుకు డైరెక్టర్: ముజీర్ షేక్ ఫోన్:8309010226 ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

### పశుసంవర్ధక శాఖలో హాస్పిటల్ అటెండెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్

# పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## మెరిట్ ప్రాతిపదికన పశుసంవర్ధక శాఖలో 4 పోస్టులు భర్తీ
## దరఖాస్తు చేసుకోవడానికి చివరి మార్చి 20 - జిల్లా పశు సంవర్ధక అధికారి టి.శ్రీనివాస్‌రావు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాలో పశు సంవర్ధక శాఖలో మొత్తం 4 పోస్టులను మెరిట్ ప్రాతిపదికన (పొరుగు సేవల కింద) భర్తీ చేయుటకు హాస్పిటల్ & ల్యాబ్ అటెండెంట్ రెండు పోస్టులు (జనరల్) మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ రెండు పోస్టులు (మహిళలు జనరల్, మహిళ బిసి-బి) భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి టి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాస్పిటల్ అటెండెంట్ / ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత అర్హతగా ఉండాలి. వీరికి నెలకు రూ.15,000/- వేతనం ఇవ్వబడుతుంది. డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు ఏదైనా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కంప్యూటర్‌లో ప్రావీణ్యం కలిగి ఉండాలి. ఈ పోస్టుకు నెలకు రూ.18,500/- వేతనం చెల్లించబడు తుందన్నారు. అభ్యర్థుల వయస్సు 01.03.2026 నాటికి 18 నుండి 42 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ,ఎస్టీ లకు 5 సంవత్సరాలు, బీసీ లకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు వయస్సులో సడలింపు ఉంటుందన్నారు. అభ్యర్థులు రూ.200/- బ్యాంక్ క్రాస్డ్ డీడీను జిల్లా అనిమల్ హస్బెండరీ ఆఫీసర్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, పేరుతో జతపరచి, 10వ తరగతి మార్క్స్ మెమో, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్లు, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం తదితరాల నకళ్లతో కూడిన దరఖాస్తును 20-03-2026 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులను జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి కార్యాలయం, ప్రభుత్వ పశు వైద్యశాల, దేవి చౌక్ వద్ద, గోకవరం బస్ స్టాండ్ రోడ్, లక్ష్మివారపు పేట, రాజమహేంద్రవరం - 533101 చిరునామాకు వ్యక్తిగతంగా లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా గడువు లోగా పంపవలసి ఉంటుందన్నారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు అని తెలియ చేశారు. ఇతర వివరాలకు ఫోన్: 7680049984 సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. పోస్టుల సంఖ్యను పెంచడం, తగ్గించడం లేదా నోటిఫికేషన్ రద్దు చేయడం వంటి అధికారాలు జిల్లా అధికారికి ఉంటాయని తెలిపారు.

### పీడీఎస్‌యు కమిటీ ఉపాధ్యక్షులుగా

# ఎస్.కిరణ్ కుమార్ ఎన్నిక

## తూర్పుగోదావరి జిల్లా నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఉద్యమ నాయకత్వం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐదు దశాబ్దాల గొప్ప ఉద్యమ చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం ప్రొగ్రెసివ్ డెమోక్రసీ స్టూడెంట్ యూనియన్ (పిడిఎస్‌యు) ప్రథమ జాతీయ మహాసభలు 2026 మార్చి 3, 4 తేదీలలో విజయవాడ నగరంలోని సింగ్ నగర్‌లో గుజ్జల సరళా దేవి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల్లో తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కి చెందిన ఎస్ కిరణ్ కుమార్ గారు జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వకారణం అని జిల్లా ప్రధాన కార్యదర్శి భాను ప్రసాద్ అన్నారు. 2014 సంవత్సరం నుండి సామాన్య కార్యకర్తగా ఉద్యమ జీవితం ప్రారంభించిన ఎస్.కిరణ్ కుమార్, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ, జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి, ఇప్పుడు జాతీయ స్థాయికి ఎదగడం విద్యార్థి ఉద్యమ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం అని. ఆయన ఎన్నిక తూర్పు గోదావరి జిల్లాలోని విద్యార్థి లోకానికి నూతన ఉత్సాహాన్ని నింపిందని ఆయన తెలిపారు. అనంతరం ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ "శాస్త్రీయ విద్యా సాధన లక్ష్యంగా, సమసమాజ స్థాపన ధ్యేయంగా, అందరికీ సమాన విద్య అందించాలనే ఆశయంతో పని చేస్తున్న ఈ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను 6200 కోట్లు వెంటనే విడుదల చేసేవిధంగా పోరాడతామని, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి" అని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. తూర్పు గోదావరి జిల్లా నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ నాయకత్వం భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ౹ాణాఖ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆశాభావం వ్యక్తం చేసారు.

### ఆర్‌పీసి మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా

# గొట్టిముక్కల యోహాన్ నియామకం



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండలం అంబేద్కర్ నగర్‌కు చెందిన నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే యువనాయకులు గొట్టిముక్కల యోహాన్‌ని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మేడా శ్రీనివాసరావు మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసి పార్టీలో ఆహ్వానించి గుంటూరులోని పార్టీ ఆఫీసులో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో యోహాన్ మాట్లాడుతూ నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయనని మా పశ్చిమ ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నా మీద నమ్మకం ఉంచి ఈ కీలక పదవిని అప్పగించిన పంగులూరి బుచ్చిబాబుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో పలువురు యువకులు పాల్గొన్నారు.

### మహిళలపై గౌరవం, హక్కులు, భద్రతపై

# అవగాహన ఉండాలి

## కడియం హైస్కూలులో ఐసీడీఎస్ అవగాహన కార్యక్రమం




**రాజమహేద్రవరం, నేటి వార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో పరిధి లోని కడియం హైస్కూలులో ప్రత్యేక అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మహిళా సాధికారత, మహిళల హక్కులు, బాల్య వివాహాల నివారణ, మహిళల భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు చదువులో ముందుకు సాగి సమాజంలో మంచి స్థానం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొ న్నారు. మహిళల గౌరవం, సమాన హక్కులు,భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎప్పటినుంచో ఆ కోరిక ఉండిపోయింది..

## అది ఈ సినిమాతో తీరింది : నాగ చైతన్య



వృషకర్మ నా కెరీర్లో 100% బెస్ట్ మూవీ అవుతుంది. చివరి 30 నిమిషాల క్లైమాక్స్ ఇండియన్ సినిమాలో బెంచ్ మార్క్ సెట్ చేస్తుందని అక్కినేని యంగ్ హీరో యువ సామ్రాట్ నాగ చైతన్య అన్నారు. నాగ చైతన్య, కార్తీక్ దండు దర్శకత్వంలో ఎస్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ 'నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ వృషకర్మ సినిమా తెరకెక్కుతుంది. యువ సామ్రాట్ నాగ చైతన్య, 'విరూపాక్ష' ఫేం కార్తీక్ దండుతో కలిసి నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'తో డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బాపినీడు సమర్పిస్తున్నారు. బిహైండ్ ది సీన్ వీడియోలు, ఫస్ట్ లుక్ తో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. రీసెంట్ గా మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో యువ సామ్రాట్ నాగ చైతన్య మాట్లాడుతూ.. వృషకర్మ గ్లింప్స్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. కార్తీక్ చెప్పినట్టు ఇది నా కెరీర్లో 100 పర్సెంట్ బెస్ట్ మూవీ కాబోతుంది. స్క్రిప్ట్ విన్నప్పుడే అనిపించింది. ఇంత పెద్ద స్కేల్ లో మిథికల్ థ్రిల్లర్ సినిమా చేయాలని ఎప్పటినుంచో ఉండింది. ఆ కోరిక ఈ సినిమాతో తీరింది. స్క్రిప్ట్ విన్నప్పుడే మైండ్ బ్లోయింగ్ అనిపించింది. కార్తీక్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. కథ విన్నప్పుడే లార్జర్ దెన్ లైఫ్ సినిమా అనిపించింది. నిర్మాతలు ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని రూపొందించారు. కార్తిక్ అనుకున్నది 100% అచీవ్ చేశారు.

# జర్నలిస్ట్ కావాలనుకున్న అమ్మడు..

## కట్ చేస్తే.. ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్.. ఫిట్నెస్‌తో చంపేస్తోన్న వయ్యారి..

సినీరంగంలో చాలా సంవత్సరాలుగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది ఓ హీరోయిన్. అందం, అభినయంతోపాటు ఆమె ఫిట్నెస్ తోనూ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు ఆమె పేరు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది. అంతకు ముందు సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. హీరోయిన్ శ్రద్ధా దాస్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జర్నలిజం చదువుతూ సినీరంగంలోకి అడుగుపెట్టింది. ముంబైలోని బెంగాలీ కుటుంబంలో జన్మించిన. ఆమె ముంబై విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ మాస్ మీడియా (జర్నలిజం) డిగ్రీని పొందింది. ఆమె జర్నలిస్ట్ కావాలని అనుకున్నారు, కానీ అనుహ్యంగా మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. శ్రద్ధా నటనను సీరియస్‌గా తీసుకుంది. ఆమె నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (చీూణ)లో పియూష్ మిశ్రా, చిత్తరంజన్ గిరి వంటి ప్రముఖ నటులతో కలిసి థియేటర్ వర్క్‌షాప్‌లకు హాజరైంది. ఈ శిక్షణ ఆమెకు సినీరంగంలో రాణించడానికి సహాయపడింది. శ్రద్ధ 2008లో "సిద్ధు ఫ్రమ్ సికాకుళం" సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి చిత్రంలోనే ఆమె అద్భుతమైన నటన అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ఆమెకు తెలుగులో మంచి ఆఫర్స్ వచ్చాయి. శ్రద్ధను చిత్ర పరిశ్రమలో "సీక్వెల్ క్వీన్" అని పిలుస్తారు. ఎందుకంటే ఆమె ఆర్య 2, నాగవల్లి సీక్వెల్స్‌లో కీలక పాత్రలు పోషించింది. 2010లో, శ్రద్ధా "లాహోర్" చిత్రంతో "ఇడా" పాత్రలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. శ్రద్ధా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీతో సహా ఐదు కంటే ఎక్కువ భాషలలో 50 కి పైగా చిత్రాలలో నటించింది. కానీ ఇప్పటివరకు ఈ అమ్మడు సరైన హిట్టు మాత్రం అందుకోలేకపోయింది. ప్రస్తుతం ఓటీటీలో పలు వెబ్ సిరీస్ సైతం చేస్తుంది. సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌లు మరియు, టీవీ షోలలో కూడా ఆమె ప్రతిభను ప్రదర్శించింది. మరోవైపు సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోస్ షేర్ చేస్తూ తెగ సెన్సేషన్ అవుతుంది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.






బాలీవుడ్ బ్యూటీఫుల్ హీరోయిన్ జాన్వీ కపూర్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. మరోవైపు జాన్వీ కొత్త సినిమా విశేషాలు, అప్డేట్స్ పంచుకుంటున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా పెద్ది సినిమా నుంచి సైతం జాన్వీకి సంబంధించిన స్పెషల్ వీడియో షేర్ చేశారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటేస్ట్ మూవీ పెద్ది. ఉప్పెన సినిమాతో సంచలనం సృష్టించిన డైరెక్టర్ బుచ్చిబాబు సన ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బుచ్చిబాబు, రామ్ చరణ్ కాంబోలో వస్తోన్న మొదటి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాలో బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఇందులో అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చికిరి సాంగ్ వీడియో తెగ పాపులర్ అయ్యింది. తాజాగా మార్చి 6న జాన్వీ పుట్టినరోజు కావడంతో ఆమెకు విషెస్ చెబుతూ పెద్ది సినిమా నుంచి స్పెషల్ వీడియో షేర్ చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన వీడియోలో జాన్వీ విజువల్స్ నెక్స్ట్ లెవల్లో ఉన్నాయి. ఇప్పుడు ఈ వీడియోలో జాన్వీ లుక్స్ చూస్తేంటే ఆమె పాత్ర సినిమాలో ఎంత మాస్ గా ఉండనుందో అర్థమవుతుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అంతకు ముందు దేవర సినిమాలోనూ జాన్వీ పక్కా పల్లెటూరి అమ్మాయిల.. మాస్ పాత్రలో అలరించింది. ఇప్పుడు మరోసారి పెద్ది చిత్రంలో అచ్చియమ్మగా మెప్పించేందుకు రెడీ అయ్యింది. ప్రస్తుతం జాన్వీ స్పెషల్ లుక్ నెట్టింట వైరలవుతున్నాయి. కొన్నాళ్లుగా పెద్ది సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇటీవలే ఈ మూవీ డబ్బింగ్ పనులు కూడా స్టార్ట్ అయ్యాయి. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సినిమాతోపాటు జాన్వీ మరిన్ని తెలుగు చిత్రాల్లో నటించనున్నట్లు తెలుస్తోంది.

క్రీడా వాయిస్

## టీమిండియాలో వాడు మా జట్టులో ఉంటే బాగుండేది..

# నా అల్లుడూ ఉన్నా వేస్ట్



టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై టీం ఇండియా అద్భుత విజయం సాధించింది. ఈ గెలుపుపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ భిన్నాభిప్రాయాన్ని తెలిపారు. ఒత్తిడిలో భారత్ రాణించిన తీరును ప్రశంసించిన అఫ్రిదీ, ముఖ్యంగా బుమ్రా బౌలింగ్‌ను కొనియాడారు. ఆ వివరాలు.. టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఏడు పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి ఫైనల్‌కు దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు రషీద్ లతీఫ్, మహమ్మద్ అమీర్, షాహిద్ అఫ్రిదీ వంటి వారు టీం ఇండియా గెలవదని ప్రిడిక్షన్లు చేశారు. వారి సొంత జట్టు పాకిస్తాన్ గ్రూప్ దశ నుంచే నిష్క్రమించిన నేపథ్యంలో, తమ జట్టు లోపాలను సరిచేసుకోకుండా భారత్‌పై ప్రతికూల వ్యాఖ్యలు చేశారు. వాంఖడే స్టేడియంలో గురువారం జరిగిన ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో, ఇంగ్లాండ్ బ్యాటర్ జాకబ్ బెథెల్ 105 పరుగులతో పోరాడినప్పటికీ, టీం ఇండియా విజయాన్ని సొంతం చేసుకుంది. మ్యాచ్ ఆఖర్లో జస్ ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌కు విజయాన్ని అందించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన టీం ఇండియాలో అభిషేక్ శర్మ మినహా ప్రతి బ్యాట్స్‌మన్ పరుగులు రాబట్టారు. ముఖ్యంగా సంజూ శాంసన్ వరుసగా రెండో హాఫ్ సెంచరీ నమోదు చేసి, ఇంగ్లాండ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. బౌలింగ్‌లో టీం ఇండియా ఒక దశలో వెనుకబడినట్లు కనిపించినా, బుమ్రా, హార్దిక్ పాండ్య కీలక సమయాల్లో రాణించి జట్టును కాపాడారు. ఈ విజయంపై స్పందించిన పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ, ఒత్తిడిలో ఎలా రాణించాలో టీం ఇండియాను చూసి ఇతర జట్లు నేర్చుకోవాలని పేర్కొన్నారు. తమ జట్టు కూడా భారత్ నుంచి నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా, బుమ్రా పరుగులను అద్భుతంగా నియంత్రించాడని అఫ్రిదీ ప్రశంసించారు. తన అల్లుడైన షాహీన్ అఫ్రీదీ ఇలాంటి స్పెల్ వేసి ఉంటే, పాకిస్తాన్ శ్రీలంకపై అధిక నెట్ రన్ రేట్‌తో సెమీస్‌లోకి ప్రవేశించేదని అఫ్రిదీ అభిప్రాయపడ్డారు. బ్యాటింగ్ పిచ్‌పై బుమ్రా బౌలింగ్ అద్భుతమని ఆయన కొనియాడారు. అయితే, షాహిద్ అఫ్రిదీ తన వైఖరిని మార్చుకోకుండా, ఫైనల్‌లో టీం ఇండియా ఓడిపోతుందని మరో ప్రిడిక్షన్ చేశారు. టీం ఇండియా కంటే న్యూజిలాండ్ చాలా బలంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తంగా చూస్తే, టీం ఇండియా ఈ కప్పును గెలవడం పాకిస్తాన్ మాజీ ఆటగాళ్లకు ఇష్టం లేనట్లు కనిపిస్తుంది. ప్రతి ఒక్క మాజీ ఆటగాడు టీం ఇండియా ఓడిపోవాలని కోరుకుంటున్నారు. అయితే, వారి ప్రిడిక్షన్లకు విరుద్ధంగా టీం ఇండియా వరుస విజయాలతో ఫైనల్‌కు చేరింది.

## ఫైనల్‌కు ముందు కివీస్‌కు

# ఇచ్చిపడేసిన సూర్య భాయ్.. ఏమన్నాడంటే?



టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్ మార్చి 8న భారత్ వర్సెస్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందే టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. కివీస్ కెప్టెన్‌కు ఫుల్ క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026లో భారత జట్టు మరోసారి ఫైనల్‌కు చేరింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ వరుసగా రెండోసారి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ 42 బంతుల్లో 89 పరుగుల తుఫాను ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించాడు.

**ఫైనల్ ముందు సూర్యకుమార్ కీలక వ్యాఖ్యలు...**

సెమీఫైనల్ విజయం అనంతరం సూర్యకుమార్ యాదవ్ ఫైనల్ మ్యాచ్‌పై స్పందించాడు. అతను మాట్లాడుతూ.. "ఫైనల్ మ్యాచ్‌లో ఒత్తిడి, టెన్షన్ ఉండటం సహజం. ముఖ్యంగా భారత్‌లో టైటిల్ కోసం ఆడటం పెద్ద విషయం. కానీ, మా ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ ఈ మ్యాచ్ కోసం చాలా ఉత్సాహంగా ఉన్నారు" అంటూ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలతో సూర్యకుమార్ యాదవ్ ఫైనల్‌కు ముందు న్యూజిలాండ్‌కు పరోక్ష హెచ్చరిక ఇచ్చినట్లైంది.

**సంజూ శాంసన్ అద్భుత ఫామ్..**

ఈ టోర్నమెంట్‌లో కీలక సమయంలో శాంసన్ ఫామ్‌లోకి రావడం భారత్‌కు పెద్ద బలం అయింది. వెస్టిండీస్‌పై అజేయంగా 97 పరుగులు చేసిన శాంసన్, సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై 89 పరుగులు చేసి జట్టుకు కీలక విజయాలు అందించాడు.

**సెమీఫైనల్ మ్యాచ్ ఎలా జరిగింది?**

ముంబైలోని వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో భారత్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 253 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లాండ్ చివరి వరకు పోరాడినా 246 పరుగులకే పరిమితమైంది. భారత్ తరపున హార్దిక్ పాండ్యా రెండు కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో భాగమయ్యాడు.

**భారత్ - న్యూజిలాండ్ ఫైనల్ ఎప్పుడు?**

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు న్యూజిలాండ్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్ మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరుగుతుంది. లక్షకు పైగా అభిమానులు స్టేడియంలో మ్యాచ్‌ను వీక్షించే అవకాశం ఉంది. 2023లో ఇదే మైదానంలో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ ఓడిపోయింది. ఇప్పుడు అదే స్టేడియంలో టీమ్ ఇండియా ట్రోఫీ గెలిచి అభిమానులకు ఆనందం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com